
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 257 | శుక్రవారం 15-05-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-





## తెలంగాణలో.. నిప్పుల సెగలు

- 45 డిగ్రీల కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు
- ఉత్తర తెలంగాణలో మూడు రోజులు రెడ్ అలర్ట్
- పగటి వేళ బయటకు రావద్దన్న అధికారులు

హైదరాబాద్,

ఉత్తర తెలంగాణకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మూడు రోజుల పాటు ఉత్తర తెలంగాణలో ఎండలు తీవ్రరూపం దాల్చనున్నట్లు ప్రకటించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మూడు రోజులు వడగాలుల ప్రభావం కూడా తీవ్రంగా ఉండనుందని తెలిపింది. ఎండల తీవ్ర నేపథ్యంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది.

-మిగతా 2 లో

## బండి భగీరథ్ ముందస్తు బెయిల్.. వారం రోజులకు వాయిదా



2 లో

# మోడీ సర్కార్ ఫెయిల్

### నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయం



- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,

నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా

-మిగతా 2 లో



## పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం

- వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్
- వారానికి ఒకరోజు నో వెహికిల్ డే
- సిఎం రేఖాగుప్తా పలు నిర్ణయాలు ప్రకటన

న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, ప్రజా రవాణా వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పొదుపు సూత్రాల పిలుపు మేరకు ఢిల్లీ ప్రభుత్వం పలు సంస్కరణాత్మక చర్యలను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేఖాగుప్తా ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చులు తగ్గించడం, ఇంధన వినియోగ నియంత్రణ, ప్రజా రవాణా ప్రోత్సాహంపై కేంద్రీకృతమై ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి నుంచే అమల్లోకి వస్తుందని సీఎం రేఖా గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం వల్ల

-మిగతా 2 లో



## కేరళ సీఎంగా వీడీ సతీశన్

- 10 రోజుల ఉత్కంఠకు తెర
- 18న ప్రమాణ స్వీకారం
- వేణుగోపాల్ వర్గం అసంతృప్తి

న్యూఢిల్లీ,

కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును కాంగ్రెస్ పార్టీ గురువారం ప్రకటించింది. దీంతో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠ, ఊహాగానాలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సతీశన్ ఎంపికను ఏఐసీసీ కేరళ ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ, రాష్ట్రం కోసం పార్టీ నియమించిన కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. సతీశన్ ఈ నెల 18న ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం వీడీ సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల పోటీపడ్డారు. ఈ సందర్భంగా సతీశన్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించడంలో ఏఐసీసీ యత్నాలను సమన్వయం చేసి పార్టీ కార్యకలాపాలన్నింటికీ మద్దతు ఇచ్చిన కాంగ్రెస్

-మిగతా 2 లో

## నేటి నుంచి ప్రధాని ఐదు దేశాల పర్యటన

- హరిత ఇంధనం నుండి సెమీకండక్టర్ల వరకు.. ఒప్పంద అవకాశాలు
- ప్రధాని పర్యటన భారతీయ ఎగుమతులకు వ్యూహాత్మక మలుపు కానుందన్న ఎఫ్ఐఈఓ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 15 నుండి 20 వరకు చేపట్టనున్న ఐదు దేశాల పర్యటనకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ పూర్తి మద్దతు ప్రకటించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి నెలకొన్న ప్రస్తుత తరుణంలో, ఈ పర్యటన భారతీయ

-మిగతా 2 లో



# ఆదా చేద్దాం.. ఇంధనం!

### ప్రధాని బాటలో ఏపీ, తెలంగాణ సీఎంలు

## పొదుపు మంత్రం పాటిస్తున్న ముఖ్యమంత్రులు

- కాన్వాయ్‌లలో కోత విధించిన చంద్రబాబు, రేవంత్
- మంత్రులకు సైతం వాహనాలు కట్
- ప్రభుత్వ ఉద్యోగులకు వాహన షేరింగ్ ప్రతిపాదన
- పగటిపూట ఏసీలు కట్.. సోలార్ పవర్‌కు ప్రాధాన్యం
- వాహనశ్రేణిలో విద్యుత్ వాహనాలపై మొగ్గు

పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో దేశంలో పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇంధన పొదుపు చర్యలను చేపట్టడంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అడుగులు వేస్తున్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండటంతో పాటు ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే లక్ష్యంగా ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

2 లో



## గ్రామ దైవాన్ని కూల్చడం బాధాకరం

ఇబ్రహీంపట్నం /సామాజిక తెలంగాణ న్యూస్ /మే 14

గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు సమాజంలో విభేదాలకు దారితీస్తాయని, వెంటనే చింతపల్లి గూడ, ప్రగతి వెంచర్ లోని చెన్న కేశవ ఆలయాన్ని పునర్నిర్మించాలని దళిత చైతన్య వేదిక (డీసీవీ ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ డిమాండ్ చేశారు. శంషాబాద్ జోనల్, ఆదిభట్ల సర్కిల్, 54 వ కొంగర కలన్ డివిజన్ పరిధిలోని చింతపల్లి గూడ గ్రామంలోని ప్రగతి వెంచర్‌లో ఉన్న సుమారు 100 సంవత్సరాల పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం కూల్చివేత ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. గ్రామస్థులు ఈ ఆలయాన్ని అత్యంత పవిత్రమైన దేవస్థానంగా భావిస్తూ తరతరాలుగా పూజలు నిర్వహిస్తూ వచ్చారు. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ఈ దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందని గ్రామ పెద్దలు తెలిపారు. అయితే వెంచర్ అభివృద్ధి, వ్యాపార అవసరాల పేరుతో కొంతకాలం క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆలయాన్ని కూల్చివేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామ ప్రజల మనోభావాలు



తీవ్రంగా దెబ్బతిన్నాయని, వెంటనే ఆలయాన్ని పునర్నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, “మా గ్రామ దైవాన్ని కూల్చివేయడం బాధాకరం. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయాన్ని తిరిగి నిర్మించి భక్తుల విశ్వాసాన్ని కాపాడాలి” అని కోరారు. దేవాలయం కూల్చివేత ఘటనను ఉక్కుల అశోక్ తీవ్రంగా ఖండించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు సమాజంలో విభేదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

సూర్యాపేట/సామాజిక తెలంగాణ న్యూస్ మే 14

దేశవ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ (నీట్ ) పరీక్షలో వరుసగా జరుగుతున్న అవకతవకలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తీవ్రంగా ఖండించారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు



అపారమైన శ్రమ, ఖర్చుతో ఈ పరీక్షకు సిద్ధమవుతుంటే, ప్రశ్నాపత్రాల లీకేజీలు, మాస్ కాపీయింగ్, మార్కుల మానిప్యులేషన్ వంటి ఘటనలు విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన అన్నారు. బీజేపీ మోడీ అవలంబిస్తున్న విధానాలు విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టివేయడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీనపరచడం వల్లే ఇటువంటి అవినీతి పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభకు న్యాయం జరగాలంటే పరీక్షల నిర్వహణలో సంపూర్ణ పారదర్శకత ఉండాలని, కేంద్ర ప్రభుత్వం మరియు National Testing Agency (NTA) వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అక్రమాలకు ప్రభుత్వం

-మిగతా 2 లో

# తెలంగాణలో.. నిప్పుల సెగలు

మొదటి తరువాయి

అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని వాతావరణ శాఖ తెలిపింది. బయటకు వెళ్లవలసి వస్తే తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు జారీ చేసింది. ఎండల తీవ్రత కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం

మొదటి తరువాయి

ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనాల సంఖ్య తగ్గి, కాలుష్య నియంత్రణకు తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఖర్చులు తగ్గించడంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను నాలుగుకు పరిమితం చేశారు. ఇందులో రెండు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

పౌరుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో 'నా భారతదేశం ? నా కర్తవ్యం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగనుంది.ఇంధన పొదుపు, ప్రజా రవాణా వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రులు, ఉన్నతాధికారులు ప్రతి సోమవారం తప్పనిసరిగా ఢిల్లీ మెట్రోలోనే ప్రయాణించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని 'మండే మెట్రో' పేరుతో ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజారవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. సామాన్య ప్రజలు కూడా వారంలో కనీసం ఒక రోజైనా 'నో వెహికిల్ డే' పాటించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, మెట్రో, బస్సులు వంటి పర్యావరణహిత రవాణా మార్గాలను వినియోగించాలని కోరింది. ప్రభుత్వ శాఖలు వచ్చే ఆరు నెలల వరకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే ఇప్పటికే ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే కాకుండా, వనరుల సమర్థ వినియోగానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను 10 శాతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది. ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగా వచ్చే ఏడాది వరకు అన్ని విదేశీ అధికారిక పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా విదేశీ ప్రయాణాలకు అనుమతి ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్, మెట్రో వినియోగం, నో వెహికిల్ డే వంటి చర్యలతో వాహనాల సంఖ్య తగ్గి కాలుష్యం నియంత్రణలోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్

మొదటి తరువాయి

ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు.ప్రచార కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రమేశ్ చెన్నితలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విజయంలో పోషించిన పాత్రను ప్రస్తుతిస్తూ ఆయన నా నాయకుడు కూడా అని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని సాధించడంలో సహాయపడిన లక్షలాదిమంది పార్టీ కార్యకర్తలకు, యూడీఎఫ్ సంకీర్ణ భాగస్వాములకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ నాయకుడిని సీఎంగా ప్రకటించకపోవడంపై కేసీ వేణుగోపాల్ వర్గీయులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాదాపు 40 నిమిషాలపాటు సమావేశమైన మరుసటి రోజు కేరళ ముఖ్యమంత్రి ప్రకటన వెలువడింది. పార్టీ అధిష్టాన వర్గం చర్చలు పూర్తి చేసినట్లు బుధవారం కాంగ్రెస్ ప్రకటించింది. మే 4న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 140 స్థానాలకు గాను 102 స్థానాలను కైవసం చేసుకున్నప్పటి నుంచి కేరళ తదుపరి ముఖ్యమంత్రిపై నిర్ణయం పెండింగ్‌లో ఉంది. పార్టీ పరిశీలకులు మాకెన్, వాస్నిక్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలసి వారి అభిప్రాయాలను సేకరించిన తర్వాత కూడా రోజుల తరబడి అనిశ్చితి కొనసాగడంతో పార్టీ కేంద్ర నాయకత్వం విస్తృత సంప్రదింపులు జరిపింది. పార్టీ నాయకత్వం ఆ పదవికి పోటీపడుతున్న ముగ్గురు ప్రధాన అభ్యర్థులతోపాటు కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌తో కూడా చర్చలు జరిపింది. సతీశన్, వేణుగోపాల్, చెన్నితలకు మద్దతు ఇచ్చే వర్గాల మధ్య అంతర్గత పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ విజయం మరుగున పడింది. ముఖ్యమంత్రి పేరును ప్రకటించడంలో జరుగుతున్న జాప్యం పార్టీ కార్యకర్తలతోపాటు సంకీర్ణ భాగస్వామ్య పక్షాలలో కూడా ఆందోళన రేకెత్తించింది.

# మూడో దశ 'సర్' షెడ్యూల్ విడుదల


మొదటి తరువాయి

.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎలఏలు) సహాయంగా నిలవనున్నారు. అయితే ఈ ప్రక్రియకు సహకరిస్తూ... తమ పార్టీల నుంచి బీఎలఏలను నియమించాలని రాజకీయ పార్టీలను ఈసీ కోరింది. తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగిన సర్ ప్రక్రియలో దాదాపు 59 కోట్ల మంది ఓటర్లను చేరినట్టు వెల్లడించింది. ఈ ప్రక్రియ కోసం 9.2 లక్షలకుపైగా బీఎలఏలు పలు రాజకీయ పార్టీల నుంచి పాలుపంచుకున్నట్టు తెలిపింది. కాగా దేశవ్యాప్త జనగణనలో ఇండ్ల జాబితా ప్రక్రియ, యంత్రాంగాన్ని దఅష్టిలో పెట్టుకొని హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లధక్‌లకు ఈ మూడో దశ నుంచి మినహాయింపు ఇచ్చినట్టు పేర్కొంది. ఈ మూడు రాష్ట్రాలు/యూటీల్లో స్థానికంగా ఉండే చల్లని వాతావరణం, ఎత్తైన ప్రాంతాలను దఅష్టిలో పెట్టుకొని సర్ షెడ్యూల్‌ను ప్రకటిస్తామని తెలిపింది.

**తెలంగాణ, పంజాబ్‌లో ఒకేసారి 'సర్' ప్రారంభం**

తెలంగాణతో పాటు పంజాబ్‌లో ఒకేసారి ఈ ఎసఐఆర్ ప్రకియ ప్రారంభించనున్నట్టు ఈసీ వెల్లడించింది. ప్రస్తుతం తెలంగాణలో మే12 నాటికి 3,39,20,705 మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపింది. వీరిని చేరేందుకు 35,985 మంది బీఎలఓలు, 25,886 మంది బీఎలఏల సహాయం తీసుకోనున్నట్టు పేర్కొంది. కాగా ఈ సిబ్బందికి జూన్ 15 నుంచి 24 వరకు శిక్షణ ఇవ్వనున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే చేపడతారు. ఆ తరువాత జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించి, అదే రోజు నుంచి సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. చివరగా అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ఈసీ ప్రకటించనుంది.

# బండి భగీరథ్ ముందస్తు బెయిల్.. వారం రోజులకు వాయిదా



**హైదరాబాద్**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై హైదరాబాద్ లోని పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం భగీరథ్ హైకోర్టును ఆశ్రయించాడు. గురువారం (మే 14) హైకోర్టులో ఈ పిటిషన్ పై విచారణ జరగగా.. భగీరథ్ తరుపున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనాలు విన్న న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్ పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని పేర్కొంది. బాధితురాలు పుట్టిన రోజు డేట్స్‌పై, గతంలో రాష్ డ్రైవింగ్ కేసులో అమ్మాయి మేజర్ అని పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్ షీట్ పట్ల పోలీసులు విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది. వీటి ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే, ముందస్తు బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని భగీరథ్ తరుపు లాయర్ కోరగా.. మధ్యంతర బెయిల్?పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.


# మోడీ సర్కార్ ఫెయిల్

మొదటి తరువాయి

పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామినిచ్చారు.

# ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

మొదటి తరువాయి




కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. కొత్త విధానం ప్రకారం.. ఇంటర్ ఫస్టియర్‌లో, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనుంది. దీంతో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మ్యాథమేటిక్స్ బోధనలోనూ కీలక మార్పులు తీసుకురానుంది. సంప్రదాయ పద్ధతికి బదులుగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను అమలు చేయనుంది. దీంతో విద్యార్థులు సూత్రాలను అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యనభ్యసించడం వంటి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ÷నైల్ పరీక్ష నిర్వహిస్తుండగా, కొత్త విధానంలో దాన్ని 60 మార్కులకు తగ్గించనుంది. అదేవిధంగా యాక్టివిటీలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ప్రాధాన్యం పెంచే అవకాశం ఉంది.

ఇప్పటివరకు ఇంటర్ పరీక్షలు 100 మార్కులకు నిర్వహించగా, ఇకపై వాటిని 80 మార్కులకు నిర్వహించనున్నట్లు సమాచారం. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా కేటాయించే అవకాశం ఉంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి భాషా విభాగాల్లో 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించనుంది. ఇందులో ప్రాజెక్టులు సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్‌రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఒక్క ÷నైల్ పరీక్ష ఆధారంగా కాకుండా, ఏడాది పొడవునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి రానుంది. ఈ సంస్కరణలు జాతీయ విద్యా విధానం(ఔఇఖ)కు అనుగుణంగా తీసుకువస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. ఇంటర్ విద్యా విధానంలో వస్తున్న ఈ మార్పులు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# నేటి నుంచి ప్రధాని ఐదు దేశాల పర్యటన

మొదటి తరువాయి



ఎగుమతులకు ఒక వ్యూహాత్మక మలుపు కానుందని ఎఫ్ ఐఈఓ అధ్యక్షుడు ఎన్.సి. రల్హాన్ అభివర్ణించారు.మే 15 న ప్రారంభమయ్యే ఈ పర్యటన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాల్లో సాగనుంది. ఈ ఐదు దేశాలతో భారతదేశానికి సమిష్టిగా 70 బిలియన్ డాలర్లకు పైగా ద్వైపాక్షిక వాణిజ్యం ముడిపడి ఉందని ఎన్.సి. రల్హాన్ పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, భారత్-ఈఎఫ్టీఏ వాణిజ్య ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం నేపథ్యంలో ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.ఇది భారతీయ ఎగుమతిదారులకు సాంప్రదాయ రంగాలు మాత్రమే కాకుండా.. గ్రీన్ హైడ్రోజన్, సెమీకండక్టర్లు, రక్షణ తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ వాణిజ్యంలి వంటి అత్యాధునిక రంగాలలో అరుదైన అవకాశాలను కల్పిస్తుందని అంచనా వేస్తున్నారు.

**యూఏఈతో** భారతదేశ సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారాయి. మధ్యప్రాచ్యం, ఆఫ్రికా మార్కెట్లకు ఈ గల్ఫ్ దేశం భారతదేశానికి ఒక ముఖ్యమైన ముఖద్వారంగా పనిచేస్తోంది. ఈ పర్యటన ద్వారా ఇంధనం, మౌలిక సదుపాయాలు, సేవల వాణిజ్యంలో పెట్టుబడులు మరింత పటిష్టం కానున్నాయి.

**నెదర్లాండ్స్,** ఇటలీలి దేశాలతో క్లీన్ టెక్నాలజీస్, బ్లూ ఎకానమీ మరియు స్థిరమైన సప్లై చైన్ ఏర్పాటుపై చర్చలు జరగనున్నాయి. ఇది ఫార్మాస్యూటికల్స్, టెక్స్టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మేలు చేస్తుంది.

**ఓస్లో (నార్వే)** లో జరిగే భారత్-నార్డిక్ శిఖరాగ్ర సదస్సు పునరుత్పాదక ఇంధనం, వాతావరణ సాంకేతికతలు, సముద్ర రంగాలలో పరస్పర సహకారానికి ఒక అద్భుతమైన వేదిక కానుంది.'యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీ' లో ప్రధాని పాల్గొనడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతుంది. ఎఫ్ ఐఈఓ ఈ పర్యటనను ఒక సువర్ణావకాశంగా పేర్కొంది.

# నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మొదటి తరువాయి



ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అక్రమాలకు బీజేపీ పూర్తిగా సహకరిస్తున్నట్లు కనిపిస్తుందని,మేము నిజాయితీ పరులం అని అబద్దాలు చెప్పుకోవడం బీజేపీ కె చెల్లిందని,నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధానాలను సహించబోమని, అవసరమైతే విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాలు చేపడతామని ధనుంజయ నాయుడు హెచ్చరించారు.

# ఆదా చేద్దాం.. ఇంధనం!

మొదటి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో సగానికి తగ్గుతున్న కాన్వాయ్‌లు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ భద్రతా వాహనాల శ్రేణిని (కాన్వాయ్) గణనీయంగా తగ్గించుకోవాలని నిర్ణయించారు. సాధారణంగా ముఖ్యమంత్రులు, మంత్రులు పర్యటించే సమయంలో పెద్ద సంఖ్యలో వాహనాలు వెంట రావడం సహజం. అయితే ఇకపై జిల్లాల్లో పర్యటించేటప్పుడు తమ కాన్వాయ్‌లలో ఉండే వాహనాల సంఖ్యను 50 శాతానికి తగ్గించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కేవలం వీరు మాత్రమే కాకుండా, మంత్రులు, ఇతర వీవీఐపీలు కూడా సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక ప్రభుత్వ కార్యాలయాల్లో పగటి సమయంలో ఏసీలు వేయరాదని ఆదేశాలిచ్చారు. సోలార్ పవర్‌తో నడిచే కార్యాలయాలకు మినహాయింపు ఇచ్చారు. ఇక ఉన్నతస్థాయి ఉద్యోగులు షేరింగ్ కార్లను మాత్రమే వినియోగించాలని కోరారు. సాధ్యమైనంతవరకు కార్యాలయాలకు వచ్చేందుకు ప్రజా రవాణా వ్యవస్థను



వినియోగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

**పవన్ కళ్యాణ్ సైతం...**

ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పొదుపు చర్యలు పాటిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, అదే బాటలో రాష్ట్రంలోనూ ఈ విధానాన్ని కొనసాగించాలని పవన్ కళ్యాణ్ తన కార్యాలయం ద్వారా వెల్లడించారు. ఈ నిర్ణయం పట్ల సోషల్ మీడియా వేదికగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గురువారం జరగనున్న క్యాబినెట్ భేటీలో ఈ పొదుపు చర్యలకు సంబంధించి మరిన్ని కీలక విధాన నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉంది.

సీఎం రేవంత్ రెడ్డి కూడా..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను కుదించుకోవాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కాన్వాయ్‌లో సుమారు 9 వాహనాలు ఉండగా, వాటిని 4 నుంచి 5 వాహనాలకు పరిమితం చేసేలా కసరత్తు చేయాలని భద్రతా విభాగం పోలీసు అధికారులకు సూచించినట్లు సమాచారం. ఆయన తన నివాసం నుంచి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీకి వెళ్లే క్రమంలో కేవలం మూడు వాహనాలతోనే ప్రయాణించడం ద్వారా తన సంకల్పాన్ని చాటుకున్నారు. ఈ అంశంపై రాబోయే రెండు రోజుల్లో స్పష్టత రానుంది, తద్వారా మంత్రుల కాన్వాయ్‌లలో కూడా వాహనాల సంఖ్య తగ్గే అవకాశం ఉంది.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో

### -సత్తుపల్లిలో కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్లు అందజేత

**తల్లాడ మే 14,సామాజిక తెలంగాణ న్యూస్...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "కాటమయ్య రక్ష సేఫ్టీ" కిట్లను డిపిఈఓ నాగేంద్రారెడ్డి సూచనల మేరకు సత్తుపల్లిలో బీసీ సంక్షేమ శాఖ,ఆబ్కారి శాఖల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో గల ఐదు మండలాల గౌడ సోదరులకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా అధ్యక్షులు రావుల గోపిగౌడ్ అధ్యక్షతన గురువారం ఈ సెప్టీ కిట్ లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు కల్లుగీత కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక ప్రాంతంలో చెట్టు పై నుంచి కింద పడి కొంతమంది అంగవైకల్యంతో బాధపడుతూ మరి కొంతమంది ప్రాణాలే కోల్పోయిన సందర్భాలు మనం చూస్తూనే ఉన్నాం. వారి జీవితాలకు కనీస రక్షణ లేకుండా పోయింది. పరిస్థితులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు అండగా ఉండేందుకు "కాటమయ్య రక్ష" అనే వినూత్నమైన పద్ధతిలో సేఫ్టీ కిట్లను పంపిణీ చేయాలని తలంచింది.అందులో భాగంగానే ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో 5 మండలాల గీత కార్మికులకు ఈ సేఫ్టీ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ సేఫ్టీ కిట్టు ద్వారా ప్రమాదవశాత్తు కార్మికుడు ధరించిన మోకు తెగిన చెట్టు మీద





నుండి క్రింద పడకుండా రక్షణ వలయంగా పనిచేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఈఓ నాగేంద్రారెడ్డి, సత్తుపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎస్సై ఎం. శేఖర్,తల్లాడ మండల గౌడ సంఘం అధ్యక్షులు మొక్కాతిరుపతిరావు, కమిటీ మెంబర్లు సున్నం నరసింహారావు,సమ్మెట రామకృష్ణ,మొక్క వెంకటేశ్వర్లు,గుండ్ల రాఘవ,బొడ్డు మల్లయ్య, పెనుబల్లి మండల అధ్యక్షులు గోదా వెంకటేశ్వర్లు,గుడిదే ఆదినారాయణ,సత్తుపల్లి అధ్యక్షులు వేముల రామారావు,బెజవాడ శ్రీనివాసరావు అదేవిధంగా మిగిలిన మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.హెడ్ కానిస్టేబుల్ షేక్ బాబా,కానిస్టేబుల్ రమేష్ భరత్,రాజు, సత్యనారాయణ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ గొడ్ల ప్రభాకర్

### -కార్యక్రమంలో పాల్గొన్న పలువురు స్థానిక నాయకులు,ప్రతినిధులు



**తల్లాడ మే 14,సామాజిక తెలంగాణ న్యూస్**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోవిందు విజయమ్మ గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్) దంపతుల కుమారుడు గోవిందు సురేంద్ర కమల చేత నిర్మించబడిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో గురువారం స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ నూతన గృహం మీ జీవితాలలో వెలుగులు నింపాలని,సుఖ సంతోషాలతో ఉన్నతమైన స్థితిలో జీవించాలని,ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోవిందు విజయమ్మ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, నాయకులు గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్), తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,రూరల్ మే 14 సామాజిక తెలంగాణ**

భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం,గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బడిబాట కార్య క్రమం,విద్యార్థుల తో కలిసి ఉపాధ్యా యులు గ్రామంలో ర్యాలీ తీసి గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ,పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,మరియు ఉచిత నోట్ బుక్స్ అందించి నాణ్య మైన,మధ్యాన్న భోజనం అందించి అనేక రకాలైన సదుపాయాలు కల్పిస్తుం దని, ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అందించే అనుభ వజ్ఞులై,ఉపాధ్యా యులు ఉంటారని కావున ప్రతి,ఒక్క తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. విద్యార్థులందరు మంచిగా చదువుకొని తమ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి,జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని కోరారు.పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. పాఠశాల ప్రధానో పాధ్యా యులు రచ్చ మల్లికార్జున్ మాట్లాడుతూ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తమ సొంత నిధులతో పదవ తరగతిలో 500,పైన మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అద్భుతమైన






జ్ఞాపికను అందించి,నగదు బహుమతులను అందజే శారని,మరియు ప్రతి స్వాతంత్ర,గణతంత్ర దినోత్సవం వేడుకలో వారి సొంత నిధులతో విద్యా ర్థులకు బహుమతులు అందజేస్తున్నారని వారికి మా పాఠశాల యాజమాన్యం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ప్రభుత్వం కలిపిస్తున్న డిజిటల్ విద్యని, ఉన్నతమైన విద్యని తల్లి తండ్రులు అందరూ గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలని చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవాలని సర్పంచ్ ను కోరారు ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిన్నం శ్రీశైలం,మాజీ ఎంపిటిసి ఉడుత శారద ఆంజనేయులు పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,ఏ ఎం సి చైర్మన్ కవిత,ఉపాధ్యాయులు ఎస్ యాదగిరి,ఏ రమేష్,ఎస్ రత్నజ,ఎం వెంకటేశ్వర్లు,కె విజయ్ కుమార్,సి హెచ్ సుప్రజ,డి రమేష్,కె ఉపేందర్, ఫాతిమా,బాలాజీ,ఇంద్రిక, వార్డు,సభ్యులు గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ కోసూరి

### -కార్యక్రమంలో పాల్గొన్న పలువురు స్థానిక నాయకులు



**తల్లాడ మే 16,సామాజిక తెలంగాణ న్యూస్...**

తల్లాడ మండలం బాలపేట గ్రామంలో తాటి నరసింహారావు మరియమ్మ దంపతుల కుమారుడు వరుడు చిరంజీవి నాగరాజు వివాహం వధువు చిరంజీవి గోపికతో గురువారం బాలపేట గ్రామంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాలపేట మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోసూరి వెంకట నరసింహారావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని.ఉన్నతమైన స్థితిలో నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వర్లు,ప్రస్తుత వార్డ్ మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు,స్థానిక నాయకులు తాటి రాఘవులు,రామారావు, గొడ్ల సురేష్,లక్ష్మణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి




**ఆర్మూర్,మే 14 (సామాజిక తెలంగాణ):**


ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో చెరువులో నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు.మచ్చర్ల గ్రామంలోని చెరువులో నుంచి కొన్ని రోజులుగా కొందరు అక్రమంగా మొరం తరలిస్తున్నారు. వాస్తవానికి చెరువుల నుంచి మొర్రం తరలించవద్దు. అయితే చెరువులోని నల్ల మట్టిని తీస్తున్నామని చెప్పి అక్రమంగా మొరంను తరలిస్తున్నారు.మైనింగ్, రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కొందరు భారీ డంపర్లు, టిప్పర్లు,ట్రాక్టర్లతో మొరంను తరలిస్తున్నారు.చెరువులో నుంచి మొర్రం తరలిస్తున్న విషయం రెవెన్యూ అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదు. స్థానికంగా ఉన్న జిపిఓతో పాటు రెవెన్యూ అధికారులు చెరువు వద్దకు వెళ్లి ఏ మేరకు మొరం త్రవ్వరో పరిశీలించిన దాఖలాలు లేవు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మచ్చర్ల గ్రామంలోని చెరువును పరిశీలించి అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.


# ప్రతిభా పురస్కారం అందుకున్న లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు


**త్రిపురారం సామాజిక తెలంగాణ మే 15న**

నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో స్థానిక లిటిల్ ఫ్లవర్ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బీసీ హాస్టల్ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రతిభ అవార్డుని మా విద్యార్థులు సిగినం మనోజ్ కుమార్, రాపర్తి శివ మణికంఠ, పున్నాదీక్షిత్ మరియు అంబటి కుశల్ లు అందుకోవడం జరిగింది. ఇట్టి అవార్డును గౌరవ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిభా వార్డు తో పాటు పదివేల రూపాయలు నగదును ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి అవార్డులు విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిని ఇస్తాయనికొనియాడారు. ఈ సందర్భంగా ఇట్టి అవార్డ్స్ అందుకున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి మరియు ఉపాధ్యాయులు మహేష్ ,వెంకట్, మొయినుద్దీన్, పరమేష్ ,సైదయ్య,నాగరాజు ,ఇంద్రారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు










## నూతన వధూవరులను ఆశీర్వాదించిన బి ఆర్ ఎస్ నాయకులు



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
మెదక్ జిల్లా టేక్మల్ మండలంలోని కాదులూరు తండా. వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప.నాయికోటి భాస్కర్.కమ్మరి సిద్దయ్య.చింత రవి.డా.సాయి.రమేష్ నాయక్. మహేందర్. దుర్గ్యనాయక్.కిషన్ నాయక్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## ఎం వి ఓ జింక మల్లేశం ఆధ్వర్యంలో

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.**




మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
దీనిలో భాగంగా ఈ రోజు మండలంలోని నాలుగు ంఎష్ట్రశీశ్రీ ఎశీఎ-జూశ్రీవఇ లలో బడిబాట ర్యాలీ మరియు జూఖతీవశ్‌ఠ్ ఝుఎష్ట్రవతీ ఎవవ్-అఅన్త్ర ఏర్పాటు చేసి ఖీ=ూ హాజరు శాతం ఎక్కువగా ఉన్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి జింక మల్లేశం, ంఎష్ట్రశీశ్రీ ఎశీఎజూశ్రీవఇ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, భవాని, జయరాజు, శారద గార్లులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ``ూ్రాజ చైర్ పర్సన్లు,మండల పరిధిలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.


## శ్రీ చైతన్య హై స్కూల్, ఆర్.ఎఫ్.సి.ఎల్ లో ఘనం గా సీ.బీ.ఎస్.ఈ, ప్లస్ వన్(11వ తరగతి) ప్రారంభోత్సవం





మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
ఆర్.ఎఫ్.సి.ఎల్ ,శ్రీ చైతన్య హై స్కూల్ లో 2026-27 విద్యాసంవత్సరం నుండి సీ.బీ.ఎస్.ఈ, ప్లస్ వన్(11వ తరగతి) కి ఈ రోజు నుండి అనగా 14ష్ట్ర మే నుండి 28ష్ట్ర మే వరకి ఓరియంటేషన్ క్లాసెస్ కి పూజా కార్యక్రమం చేసి ప్రారంభించడశీ జరిగింది.ఈ 15 రోజులు వరకు 10వ తరగతి ఉత్తీర్ణుల అయిన విద్యార్థులకి ఇంటర్మీడియట్ తర్వాత జాయిన్ కావలసిన వివిధ కోర్సుల గురించి, అనుభవజ్ఞులైన లెక్చరర్ల చేత ఉచితంగా ఓరియంటేషన్ క్లాసులు నిర్వహిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున 10వ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శాంత ఇంటర్మీడియట్ డీన్ లక్ష్మీనారాయణ, నరేంద్ర కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య




జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి
ఇంటి వద్ద జరిగిన చిన్నపాటి గొడవతో మనస్థాపం చెందిన ఓ మహిళ ఎస్సారెస్పీ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.మేడిపల్లి గ్రామానికి చెందిన గుండెల లక్ష్మి(59)కి బుధవారం మధ్యాహ్నం ఆమె భర్త రాజన్నతో నువ్వులు ఆరబోసే విషయంలో చిన్న గొడవ జరిగింది.దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన లక్ష్మి ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయింది.కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతుకుతుండగా,గురువారం ఉదయం రాజేశ్వరరావుపేట శివారులోని ఎస్సారెస్పీ వరద కాలువలో ఆమె మృతదేహం లభ్యమైంది.మృతురాలి సోదరి ఆసరీ గౌరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.మృతురాలికి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.ఎవరిపై ఎటువంటి అనుమానం లేదని మృతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు

# కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి భూమి ఆక్రమణ. న్యాయం చేయాలంటూ వినతి


**-భూమి వివాదం ఉద్రిక్తం.. హత్య బెదిరింపులు**



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 14 మే 26
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవెన కొరక్క భర్త సారయ్య జిల్లా పోలీస్ అధికారిని ఆశ్రయిస్తూ తన సొంత భూమిపై అక్రమ కబ్జా జరుగుతోందని ఫిర్యాదు చేశారు. తనకు చెందిన ఇంటి నెంబర్ 4 -7/4 స్థలానికి సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 3972/2025 ఆధారంగా భూమి తన సొంతమని పేర్కొన్నారు.ఆత్మకూరు రాజయ్య తండి కనకయ్య, అతని కుటుంబ సభ్యులు భాగ్యమ్మ, విజయ్, రంజిత్, సందీప్ కలిసి తన స్థలంలో అక్రమంగా గోడ నిర్మాణం చేపట్టి కబ్జాకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సహకారం కూడా ఉందని తెలిపారు.ఈ భూమి వివాదంపై ప్రతివాది రాజయ్య జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో తనపై తప్పుడు ఫిర్యాదు చేయగా, తాను భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇంటి పన్ను రసీదులు, స్టాంప్ దస్తావేజులు సమర్పించి న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు చెప్పారు. హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కేసు నెం. 765/2026లో తనకు ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసినప్పటికీ, కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి ప్రతివాదులు గోడ నిర్మాణం కొనసాగిస్తున్నారని వాపోయారు.తనను, తన కుటుంబ సభ్యులను బెదిరిస్తూ "స్థలం విషయమై ఎవరితో మాట్లాడినా హత్య చేస్తాం" అని ప్రాణహాని హెచ్చరికలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానిక పోలీసులకు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ అందించినప్పటికీ తగిన రక్షణ కల్పించకుండా




ప్రతివాదులకు సహకరిస్తున్నారని ఆరోపించారు.తన వద్ద ఉన్న భూమి సంబంధిత పూర్తి ఆధారాలు, జిరాక్స్ పత్రాలు జిల్లా పోలీస్ అధికారికి సమర్పిస్తున్నానని, అవసరమైతే భూమి




విక్రయ సమయంలో ఉన్న సాక్షులను కూడా విచారణకు హాజరుపరుస్తానని తెలిపారు. తన స్థలంలో అక్రమంగా నిర్మించిన గోడను తొలగించి న్యాయం చేయాలని, కుటుంబానికి రక్షణ కల్పించాలని గిరవెన సారయ్య విజ్ఞప్తి చేశారు

# మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో 50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు

**-ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్లూరి పావని**



మక్తల్ మే 14 (సామాజిక తెలంగాణ)
మక్తల్ మున్సిపాలిటీ 16 వార్డు పరిధిలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు 50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్లూరి పావని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి గారి చొరవతో స్థానిక శాంతినికేతన్ స్కూల్ నుంచి కర్ని రోడ్డు వరకు దాదాపు 500 మీటర్ల మేర సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో 16 వార్డు అభివృద్ధి కి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ ( ఏఈ) నాగ శివ మున్సిపల్ ఇంజనీర్



సత్యం గౌడ్ వార్డు కౌన్సిలర్ లు శ్రీమతి సరిత గోవిందరావు రహీం పటేల్ మంజూరు ఇలాహి కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్ ఉస్మాముద్దీన్ మార్కెట్ డైరెక్టర్ శాలం టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్ రామ్ నారాయణ వల్లంపల్లి మధు ప్రవీణ్ మహమ్మద్ గఫర్ మహబూబ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

మహమ్మదాబాద్ మే 14 (సామాజిక తెలంగాణ)
మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో నెల రోజులపాటు ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు. ఇందులో దుస్తుల కటింగ్, కుట్టు పద్ధతులు, మిషన్ నిర్వహణ, బ్లౌజులు, చుడీదార్లు, పిల్లల దుస్తుల తయారీ వంటి అంశాల్లో ప్రాయోగిక శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందే మహిళలకు భోజన సదుపాయం కూడా ఉచితంగా కల్పిస్తున్నారు. మహమ్మదాబాద్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు. జే.



రాంలాల్ కృషి ఫలితంగా ఈ శిక్షణ కేంద్రం మండల కేంద్రానికి మంజూరైనట్లు స్థానికులు తెలిపారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పవన్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. శిక్షణ సంస్థ అధ్యాపకులు శిక్షణ విధానం, నిబంధనలు, శిక్షణ అనంతరం లభించే ఉపాధి అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బండి భగీరద్ ను వెంటనే ఫోక్సో కేసు మీద అరెస్టు చేయాలి

**-బండి సంజయ్ రాజీనామా చేయాలి**
**- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డిమాండ్**




తల్లాడ మే 14 సామాజిక తెలంగాణ న్యూస్ ..
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజాస్వామిక విలువలను, చట్టాన్ని,రాజ్యాంగాన్ని తుంగలోతొక్కుతున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు ఆరోపించారు.తల్లాడలో గురువారం బండి సంజయ్ కుమారుడు భగీరథును అరెస్టు చేయాలని టియుసిఐ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ అత్యాచారాలను బహిరంగంగా సమర్థిస్తున్నారు.ధర్మం, దేశం అంటూ, మహిళలకు రక్షణ,గౌరవం అంటూ మాట్లాడే బీజేపీ నాయకులు,మంత్రులు తమ కోసం ధర్మాన్ని, దేశాన్ని,చట్టాన్ని అవహేళన చేస్తున్నారు. ధార్మిక సమావేశాలలో, హిందూ సమ్మేళనాలలో బండి సంజయ్ తన కొడుకు భగీరథ్ అరాచకాలను, అత్యాచారాలను, దౌర్జన్యాలను వెనకేసుక వస్తూ,రాజకీయ కుట్ర అంటూ,ఒక్కొక్కరి సంగతి చూస్తానంటూ రెచ్చగొడుతూ,విద్వేషం చిమ్ముతున్నారు. ధర్మరక్షణ,సనాతన ధర్మం, మహిళలకు గౌరవం అని మాట్లాడే బీజేపీ పరివారం ఈ విషయంపై నోరుమెదపకుండా, పరోక్షంగాఅత్యాచారాలను సమర్థిస్తున్నారు. పోలీస్ అధికారులు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ మైనర్ బాలిక అత్యాచారాలను కప్పిపుచ్చడానికి, నీరుకార్చడానికి శత విధాలా ప్రయత్నం చేస్తుంది.బాధితురాలి మీద,కుటుంబం మీదనే 308 / సెక్షన్ 168 కింద తీవ్రమైన కేసుఅన్యాయంగా కరీంనగర్ పోలీస్ స్టేషన్లో నమోదు చేశారు.బాధితురాలు అఘోరిస్తూ,విలపిస్తున్నా- బండి భగీరథ్ పై తగిన కేసు నమోదు చేయకుండా విచారణ పేరుతో సాగదీస్తున్నారు. బండి భగీరథ్ ను అరెస్టు చేయకుండా తమ అధికార రాజకీయాల పట్ల,అమాత్యుల పట్ల ప్రేమను,లొంగుబాటును ప్రదర్శిస్తున్నారు.ఇది చట్టాన్ని రక్షించాల్సిన వారు,చట్టాన్నిఅధికారలనున వారి చుట్టంగా మార్చారు.వెంటనే బండి భగీరథ్ ను అరెస్టు చేయాలి.పోక్సోకేసు నమోదు చేయాలి.అతని ఇతర అరాచకాలు,దౌర్జన్యాలు, అత్యాచారాలపై విచారించి,కేసు నమోదు చేయాలి.చట్టాన్ని రక్షించాల్సిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కొడుకు అరాచకాలను, అత్యాచారాలను వెనకేసుక రావడం భారత రాజ్యాంగ చట్టం ప్రకారం ప్రమాణం చేసిన దానికే విరుద్ధం .పైగాప్రతీకారమంటూ ,విద్వేషాన్ని రెచ్చగొట్టడం మరింత చట్ట ఉల్లంఘన. దీనికి బాధ్యత వహించి కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి పదవికి రాజీనామా చేయాలి.ఈ కేసును నీరుగార్చే యత్నం చేయడం,బాధితురాలిపైనే 10 సం॥ల శిక్ష పడే,స్టేషన్ బెయిల్ రాకుండా పెట్టిన దుర్మార్గానికి పోలీసు అధికారులు,డీజీపీ నైతిక బాధ్యత వహించాలి. బాధితురాలిపై పెట్టిన కేసును విత్ డ్రా చేసుకోవాలి. రేవంత్ రెడ్డి ఈ డ్రగ్ మాఫియా,అత్యాచారాల నేరస్థుల పట్ల దాచివేత వైఖరిని విడనాడాలి. కఠినంగా వ్యవహరించాలి. చట్టం ముందు అందరూ సమానులే అనే ధర్మాన్ని పాటించాలి.సామాన్యులకు ఒక న్యాయం, అమాత్యులకు మరొక పక్షపాత న్యాయం అమలు చేయడం సరికాదు.బాధితురాలికి సంఘీభావంగా,భగీరథ్ ను అరెస్టు చేయాలని,బండి సంజయ్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు డి. రమణ,రామకృష్ణ,రాఘవ, మురళి,నరసింహారావు, కృష్ణ,సైదులు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల కేంద్రంలో పలు హోటల్లో విచ్చలవిడిగా డొమెస్టిక్ సిలిండర్ల వాడకం




వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
చిన్నంబావి మండల కేంద్రంలోని పలు హోటలలో గృహ అవసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సిలిండర్లను వ్యాపార సంస్థలకు వినియోగిస్తూన హోటల్ యాజమానులు, గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపార సంస్థలలో మరియు హోటల్ రెస్టారెంట్లలో వినియోగించడం చట్టం రీత్యా నేరం అని అనేక సందర్భలలో అధికారులు చెబుతున్న హోటల్ యజమానులు పట్టించుకోవడం లేదు. వ్యాపార సంస్థలలో, హోటల్, ధాబాల యజమానుల్లో ఎలాంటి మార్పు రాలేదు. హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య (కమర్షియల్) సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని నిబంధనలు ఉన్న, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని సివిల్ సప్లై అధికారులు గతంలో ఎన్నోసార్లు హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని పలుమార్లు అధికారులు చెపుతున్నారు. ప్రజలు ఓటీపీలు రాక సిలిండర్లు సకాలంలో అందక నానక ఇబ్బందులు పడుతుంటే అధిక రేట్లకు బ్లాకులో హోటల్ యజమానులు సిలిండర్లు తీసుకొని వాడుకోవడం జరుగుతుంది. అధిక రేట్లకు సిలిండర్లు బ్లాక్ లో కొనుగోలు చేస్తూ వ్యాపారంలో టిఫిన్లపై అధిక రేట్లు వసూలు చేస్తున్న హోటల్ యజమానులు. వాణిజ్య సంస్థలలో వ్యాపార సంస్థలలో హోటలలో బార్లలో రెస్టారెంట్లలో డొమెస్టిక్ సిలిండర్లు వాడుతూ వ్యాపారాలు చేస్తున్న యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేయాలని చిన్నంబాయి మండల ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టి యు డబ్ల్యూ ఐజేయు కృషి చేస్తుంది



నాగార్జునసాగర్ మే 14 సామాజిక తెలంగాణ
నాగార్జునసాగర్ విజయ్ విహార్లో గురువారం నిర్వహించిన జర్నలిస్టులసభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ టి యు డబ్ల్యూ జే ఐ జె యు జర్నలిస్టుల సమస్యలపై అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణ రోజురోజుకు సంక్లిష్టమవుతున్న దశలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. సమస్యలను పరిష్కరించేందుకు అనివార్యంగా సంఘటితం కావాల్సిన పరిస్థితి ఎదురవుతుంది అని అన్నారుల జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాడుతూ అనేక సత్ఫలితాలను, విజయాలను సాధించిన జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల స్థాయి నుండి, మున్సిపల్, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి , రాష్ట్ర శాఖలో కలుపుకొని జాతీయస్థాయిలో నే అతిపెద్ద సంఘంగా విస్తరించి గ్రామీణ ప్రాంత విలేకరుల అక్రిడేషన్ సౌకర్యం, బస్సు పాసులు, ఇండ్ల మరియు ఇండ్ల స్థలాల కోసం పోరాడుతుంది. జర్నలిస్టుల సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనే దిశగా టియుడబ్ల్యూజే (ఐ జె యు) నిరంతరం విలేకరుల పక్షాన పోరాటం చేస్తుంది. ఇందులో భాగంగా గురువారం నాడు నాగార్జునసాగర్ లోని విజయ విహార్ అతిథిగృహంలో నిర్వహించిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పలువురు విలేకరులు హాజరై సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్థానిక పాత్రికేయులు పాకాల నరసింహ, చెరుకుపల్లి రాజు, గోరంట్ల శివరాం ప్రసాద్, హరికృష్ణ, తదితరులు హాజరై సభ్యత్వాన్ని తీసుకున్న వారిలో ఉన్నారు.

# సాయిబాబా నగర్ లో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని



మే 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. గురువారం ఆయన సనత్ నగర్ లోని సాయిబాబా నగర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో జజ రోడ్డు, 3.60 లక్షల వ్యయంతో చేపట్టే సీవరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జజ రోడ్డు నిర్మాణం, సీవరేజ్ పైప్ లైన్ ఏర్పాటు తో సాయిబాబా నగర్ వాసుల ప్రధాన సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. 2014 సంవత్సరం తర్వాతనే సనత్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలే అధికంగా ప్రజల నుండి ఫిర్యాదులు ఉంటాయని, అవన్నీ పరిష్కరిస్తూ వచ్చామని అన్నారు. 60 ఫీట్ రోడ్డు గతంలో కనీసం నడిచి వెళ్లేందుకు కూడా అవకాశం లేనంత అద్వాన్నంగా ఉండేదని, తాను వచ్చిన తర్వాతనే సీవరేజ్ లైన్ అభివృద్ధి, విశాలమైన జజ రోడ్డు నిర్మాణం చేసినట్లు వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డి ఈ మహేష్, ఏ ఈ జమీర్, వాటర్ వర్క్స్ జిఎం సతీష్, డీజీఎం ఆశిష్, డి ఈ శానిటేషన్ వెంకటేష్, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేశ్వరి, ఎలెక్ట్రిసిటీ ఏ ఈ మౌనిక, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, సాయిబాబా నగర్ అసోసియేషన్ చైర్మన్ కొత్తపల్లి రమేష్ గౌడ్, సాయిబాబా నగర్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హెవీ వెయిట్ లిఫ్టర్ కొత్తపల్లి అర్జున్ గౌడ్, జనరల్ సెక్రటరీ జె నరసయ్య, రాకేష్ గౌడ్, సతీష్, ముఖేష్, రాజారాం, శ్రీను, దుర్గేష్, కొండల్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్, మీర్జా ఖలీల్ బేగ్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, షామీ ఉల్లా, కొత్తపల్లి రాము గౌడ్, వడ్డే మధు గౌడ్, బిఆర్ఎస్ యువ నాయకులు కొత్తపల్లి అరుణ్ గౌడ్, అమరం ఆదర్శ్ పటేల్ , కొత్తపల్లి వర్షిత్ గౌడ్, పురుషోత్తం, సురేందర్ గౌడ్, మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎన్ ఫర్నిచర్ ఇంటీరియర్ షాప్ ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని



మే 14 సనత్ నగర్ ( సామాజిక తెలంగాణ)
సనత్ నగర్ లో ఎం ఎన్ ఇంటీరియర్ ఫర్నిచర్ షాప్ ను ఘనంగా ప్రారంభించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముందుగా ఫర్నిచర్ షాపు ఎండి సయ్యద్ షఫీ ఎమ్మెల్యే తలసానికి ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యే షాపురిబ్బన్ కట్ చేసి ఎండి షఫీ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు పేద మధ్యతరగతి కుటుంబాలకు ధరలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్, మీర్జా ఖలీల్ బెగ్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వసీం,షమీ ఉల్లా, బిఆర్ఎస్ యువ నాయకులు కొత్తపల్లి అరుణ్ గౌడ్,నోమనుద్దీన్, జమీర్ బేగ్, పురుషోత్తం,సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# సాగు సీజన్‌కు ముందే తనిఖీలు చేపట్టాలి



జగిత్యాల,సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి
రాబోయే ఖరీఫ్ సాగు సీజన్‌కు సమయం దగ్గరపడుతుండటంతో, విత్తనాలు మరియు ఎరువుల కొనుగోలుపై రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో జిల్లాలోని పలు మండలాలకు చెందిన రైతులు తమ ఆందోళనను వ్యక్తపరుస్తూ, వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాపుల్లో ముందస్తు తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు రైతుల విన్నపం ప్రతి ఏటా సాగు పనులు మొదలవ్వకముందే వ్యవసాయ శాఖ బృందాలు దుకాణాలను తనిఖీ చేసేవారని, ఈ ఏడాది కూడా అటువంటి సోదాలు త్వరితగతిన ప్రారంభించాలని రైతాంగం కోరుతోంది పాత స్టాక్ పై నిఘా గతేడాది మిగిలిపోయిన విత్తనాలను ఈ ఏడాది కొత్త ధరలకు అమ్మకుండా చూడాలని రైతులు అధికారులను కోరుతున్నారు. నాణ్యతపై భరోసా మార్కెట్లోకి వచ్చే విత్తనాల నాణ్యతను ముందుగానే పరిశీలించి, తమకు నకిలీల భయం లేకుండా చేయాలని అన్నదాతలు విన్నవిస్తున్నారు. అధిక ధరల నియంత్రణ విత్తనాలు, ఎరువులను నిర్ణీత ధరలకే విక్రయించేలా పర్యవేక్షణ ఉండాలని వారు ఆశిస్తున్నారు. “అధికారులు ముందస్తుగా స్పందిస్తే మాకు ఎంతో భరోసా కలుగుతుంది” అని స్థానిక రైతులు పేర్కొంటున్నారు. సమయం ఇంకా మించిపోలేదని, వ్యవసాయ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపడితే తాము ధైర్యంగా సాగు పనులు మొదలుపెట్టుకుంటామని రైతు లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# స్నేహమేరా జీవితం



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

బాల్యమిత్రుని కుమార్తె వివాహానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక భరోసా గోదావరిఖనిలో 1985-86 సింగరేణి స్కూల్ బ్యాచ్ మిత్రుల సహృదయం.. రూ. 66,500 విరాళం అందజేత. చిన్ననాటి స్నేహం చిరకాలం నిలుస్తుందని, ఆపదలో ఉన్నప్పుడు ఆసరాగా నిలుస్తుందని గోదావరిఖనిలోని 1985-86 సింగరేణి స్కూల్ పూర్వ విద్యార్థులు మరోసారి నిరూపించారు. తిలక్ నగర్‌కు చెందిన దివంగత సానం రాజమౌళి అకాల మరణం చెందగా, ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. ఈ విషయం తెలుసుకున్న ఎనిమిదవ కాలనీ సింగరేణి హైస్కూల్ 1985-86 బ్యాచ్ మిత్రులు వెంటనే స్పందించారు. రాజమౌళి పెద్ద కుమార్తె వివాహానికి రూ. 66,500 ఆర్థిక సహాయాన్ని సమకూర్చి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. విధి వక్రీకరించినా స్నేహం చెక్కుచెదరదని చాటిచెప్పిన ఈ కార్యక్రమంలో పోతరాజు రవి, అన్వర్, జాన్, శ్రీధర్, యాదగిరి, నారాయణ, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, సలీం, సుదర్శన్, మోహన్, ఏ. తిరుపతి, రామలక్ష్మి, పద్మ, ఏ. రాజయ్య, కే. రాజయ్య, కోటేష్, స్వర్ణ, సంగీత, కుసుమ తదితరులు పాల్గొన్నారు. మిత్రులందరూ కలిసి ఈ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## దేవరకొండలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ/ సామాజిక తెలంగాణ/ మే 14,

దేవరకొండ పట్టణం 3వ వార్డులో గురువారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్ కౌన్సిలర్లు అధికారులకు కలిసి శంకుస్థాపన చేశారు. దేవరకొండ పట్టణం ఎన్ హెచ్ 167 నుండి గాంధీనగర్ బిటి రోడ్డు వరకు నగర అభివృద్ధి నిధుల నుండి కోటి 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని లోపం ఉంటే చర్యలు తప్పవన్ని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం పట్టణంలో బాష్పాక సుమలత విజయ్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటినీ కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. వారికి ఎమ్మెల్యే శాల్వా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్ లక్ష్మి పురం గేట్ పరిధిలో గల వివిధ ప్రభుత్వ పాఠశాలలో జరిగినటువంటి మెగాౖరువీ మరియు బడిబాట కార్యక్రమంలో

**- డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ , పాల్గొన్నారు.**



మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

విద్యార్థులు, తల్లిదండ్రులు పాలకుర్తి మండల విద్యాధికారి విమల మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠా కూరు అత్యంత చొరవ తీసుకోవడం వల్ల పాఠశాలల మౌలిక వసతులు అభివృద్ధి చెందినాయి. అందువల్ల డివిజన్ పరిధిలోని పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో చేర్పించాల్సిందిగా తల్లిదండ్రులకు స్థానికులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓజూప్త్రం టఎఱ , లక్ష్మీపూర్ ప్రాథమికోన్నత పాఠశాల, వీర్లపల్లి ప్రాథమిక పాఠశాల, ఎలుకలపల్లి ప్రాథమిక పాఠశాల మరియు యుపిఎస్ ఎలుకలపల్లి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# బ్యాంకు అధికారి ఆగడాలు విచారణకు రైతుల డిమాండ్

పెద్దపూర, మే 14 సామజిక తెలంగాణం

పులిచర్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×) శాఖలో ఫీల్డ్ ఆఫీసర్ (ఖీూ) గా విధులు నిర్వహిస్తున్న సాంబశివ తీరుపై స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ఫీల్డ్ ఆఫీసర్,తన విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ పులిచర్ల బ్యాంక్ పరిధిలోని గ్రామాల రైతులు నేడు బ్యాంకు మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు.రైతులు తమ పాత రుణాల పునరుద్ధరణ కోసం లేదా కొత్త లోన్ల మంజూరు కోసం సంప్రదించినప్పుడు, సదరు అధికారి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ పనులను నిలిపివేస్తున్నారని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పంట రుణాల నిమిత్తం తన వద్దకు వచ్చే ఖాతాదారులతో ఆయన కటువుగా, అమర్యాదగా మాట్లాడుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా,సదరు అధికారి రైతుల నుంచి పంట రుణాల పత్రాలను నేరుగా తీసుకోవాల్సి ఉండగా అధికారి తీసుకోకుండా మద్యలో బినామీని ఏర్పాటు




చేసుకొని వారి వద్దకు వచ్చిన రైతులను బెదిరించేలా మాట్లాడుతూ లోన్స్ ఇవ్వడం లేదు అంటూ రైతులను వెనక్కి పంపుతున్నారని అలాంటి రైతులు తమ లోన్స్ కోసం అక్కడే ఉన్న బినామీ దగ్గరకు వెళ్లి లోన్ శాంక్షన్ చేసిన వెంటనే 15000 రూపాయలు ఖర్చులు ఉంటాయని బినామీ క్రాప్ లోన్లు ఇప్పిస్తూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారు ఫిర్యాదులో వివరించారు.అలానే మరొక బ్యాంక్ లో క్రాప్ లోన్స్ ఉన్న వాటికి సైతం బినామీలు తీసుకొచ్చినవి అధికారి ఎలాంటి ఎంక్వైరీ లేకుండా లోన్స్ శాంక్షన్ చేయడం అందరిని ఆచర్యానికి గురి చేస్తుంది.ఇక్కడ ఆయన ఇష్టా రాజ్యాంగ పని చేస్తూ సదరు బ్యాంక్ అధికారి అయినటువంటి మేనేజర్ మాటను వినడం లేదని అక్కడ ప్రజలు అనుకుంటున్నారు.ఇదే విషయంపై బ్యాంక్ లోపల స్టాఫ్ కి గొడవలు అయినట్టు రైతులు వాపోయారు.కావున ఈ అధికారి తీరు వల్ల బ్యాంకు పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతినడమే కాకుండా, సామాన్య రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆరోపించారు. తక్షణమే ఈ విషయంపై విచారణ జరిపి, సదరు అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మరియు బ్యాంకు సేవలలో జాప్యం లేకుండా చూడాలని మేనేజర్‌ను కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని రైతులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదవారికి సొంతింటి కల నెరవేరింది





**-మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా , చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్,మే 14.

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో రాపర్తి మంజుల, సైదులు గౌడ్ దంపతులు ఇందిరమ్మ ఇంటిని చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కౌన్సిలర్ దేప రమ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సొంతింటి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా మంజూరు చేసి వారి కలలను నెరవేరుస్తుందన్నారు. దశల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం రాపర్తి సైదులు గౌడ్ - మంజుల దంపతులు చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మరియు కౌన్సిలర్ దేప రమ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కొనం వినోద, నాయకులు దీప రాజు పదో వార్డ్ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కానుగు మధు, రాపర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు ప్రభుత్వం తోనే పేదింటి సొంత కళ నెరవేరింది మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ చౌటుప్పల్ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదింటి సొంత ఇంటి కల నెరవేరిందని చౌటుప్పల్‌మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో గురువారం రాపర్తి సైదులు గౌడ్ మంజుల దంపతులు ఇందిరమ్మ ఇంటిని చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కౌన్సిలర్ దేప రమ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సొంతింటి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా మంజూరు చేసి వారి కలలను నెరవేరుస్తుందన్నారు. దశల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం రాపర్తి సైదులు గౌడ్ - మంజుల దంపతులు చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మరియు కౌన్సిలర్ దేప రమ్య రాజు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కోలాన్ వినోద, నాయకులు దేప రమ్య రాజు పదో వార్డ్ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కానుగు మధు, రాపర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక దాడి చేస్తే చర్యలు ఏవి

**-ఏ ఐ టి యు సి నాయకులు గొడిశల నరేష. డిమాండ్ చేసినారు**

మే సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

కేంద్ర హోమ్ మినిస్టర్ బండి సంజయ్ ప్రజా ప్రతినిది కుమారుడు 17 ఏళ్ల మైనర్ బాలిక పై లంగీక దాడి చేసినట్లు బాధితులు ఈనెల 8వ తేదీన ఫేట్ బషీర్బాగ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇప్పటికీ విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నార~~ని సింగరేణి కాలరీస్ వర్కర్స్~~ యూనియన్ ఏఐటియుసి ఆర్ జీవన్ జీడీకే లెవెన్ ఇంక్లైన్ మైన్ అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ గొడిశల నరేష్ ఒక ప్రకటనలో ఖండించారు రాష్ట్రంలో మైనర్ బాలిక పై లైంగిక దాడి జరిగిన హోం శాఖ తన వద్ద పెట్టుకొని ముఖ్యమంత్రి ఫాక్స్ కేసును నీరు గారిచే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు, కుమారుడి లైంగిక వేధింపుల ఫోక్స్ కేసుకు బాధిత వాయిస్తూ ప్రజా ప్రతినిధిని తన పదవికి రాజీనామా చేయాలని. ఒక మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఆ పార్టీ నాయకులు ఎందుకు మాట్లాడడం లేదని విమర్శించారు. మంత్రివర్గం నుండి వెంటనే ఆ ప్రజా ప్రతినిధిని భర్తను చేయాలని డిమాండ్ చేశారు. బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫోక్స్ కేసు పెట్టడానికి వెళితే కేసు పెట్టకుండా భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని ఆరోపించారు, సదరు ప్రజాప్రతినిధిని తన కుమారుడిని రక్షించుకునే ప్రయత్నం చేసుకొని



నీరుగార్చే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు బాధిత కుటుంబం కేసు పెడితే నిర్లక్ష్యం చేస్తున్నారని కానీ సదరు ప్రజాప్రతినిధి కొడుకు కరీంనగర్లో వారిపై పిటిషన్ ఇస్తే వెంటనే కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం సామాన్యులకు ఒకరకంగా బడా రాజకీయ నాయకుల కుటుంబాలతో మరో విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు పోలీస్ యంత్రాంగం ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేయాలని నరేష్ డిమాండ్ చేశారు..

# విద్యార్థి దశలోనే తీసుకునే సరైన నిర్ణయాలే విజయ సోపానాలు

**-మున్సిపల్ చైర్మన్ మోగుదల పావని రమేష్ గౌడ్**

సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 14

విద్యార్థి దశలో తీసుకునే సరైన నిర్ణయాలు, ప్రణాళికాబద్ధమైన కృషి వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయని పుర చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. పుర పరిధి తంగడపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగితే తొలుత గురువులు సంతోషపడతారని అన్నారు. తల్లిదండ్రుల పట్ల సంస్కారంతో నడవాలన్నారు. విద్యార్థులు దూరవాణి పక్కకు పెట్టి, పుస్తకములకు దగ్గర కావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడులు బలోపేతం చేసే దిశగా




ప్రయాణించాలన్నారు. అనంతరం పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యా కుసుమాలు మనస్విని, మాధురి, శైలి, పునిత్, సహానా, స్నేహ, హన్సిక లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు ఆలే శ్రీలత చిరంజీవి, గడ్డం ఇందిర రాజారత్నం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఉదరి పద్మ, ఎం వి చారి ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, అంతటి వెంకటేశం సరళ, నీరజ,లింగయ్య, ప్రతిమ మంగమ్మ, మహేశ్వరి,రమాదేవి యాదయ్య, శ్వేత, పద్మవతి, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల కార్యక్రమంలో సహకరించాలని నివాసితులకు విజ్ఞప్తి



సామాజిక తెలంగాణ మే 14 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

మోహన్ పవర్ గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు

మల్లేపల్లి: ప్రభుత్వ జనాభా లెక్కల కార్యక్రమంలో భాగంగా మల్లేపల్లి మండలంలోని కెస్య తండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ఇంటింటికీ వెళ్లి జనాభా లెక్కింపు నిర్వహించారు. ఎన్యూమరేటర్లు గ్రామంలోని గృహాలను సందర్శించి, నివాసితుల నుండి సవివరమైన సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకుడు మోహన్ పవర్ మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ప్రణాళికలకు జనాభా లెక్కలు ఎంతో కీలకమని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబం అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్య, గృహ నిర్మాణ వివరాలు, వృత్తి, విద్య మరియు ఇతర సమాచారం సక్రమంగా అందించాలని కోరారు. అలాగే జనాభా లెక్కల అధికారి స్వప్న గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని మోహన్ పవర్ విజ్ఞప్తి చేశారు. ఎన్యూమరేటర్లు అడిగే వివరాలను నిజాయితీగా తెలియజేసి జనాభా లెక్కల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన కోరారు. జనాభా లెక్కల ప్రక్రియ జూన్ 9 వరకు కొనసాగనున్న నేపథ్యంలో, గ్రామ ప్రజలు ఎన్యూ

# అక్రమ రవాణాపై గర్జించిన వాకిటి అంజనేయులు ముదిరాజ్

మక్తల్ 14 (సామాజిక తెలంగాణ)

మక్తల్ నియోజకవర్గం లోని మగనూర్ మండలం పెద చెరువులో పూడిక తీత పేరుతో జరుగుతున్న వ్యవహారం అంతా ఒక పెద్ద స్కామ్ లా కనిపిస్తోంది ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధికారుల కళ్లు గప్పి ఇక్కడ భారీ ఎత్తున అక్రమ వాహనాలు తిరుగుతున్నాయి అధికారుల పర్మిషన్ కాగితాల్లో ఉన్నది ఎంత క్షేత్రస్థాయిలో ఉన్నది ఎంత నీటిపారుదల శాఖ ఉత్తర్వుల ప్రకారం (;ఫైల్ 1002482196 జెపిజి )కేవలం 10 వాహనాలకు మాత్రమే అనుమతి ఉంది కానీ అక్కడ ఏకంగా 04 హిటాచీలు 15 టిప్పర్లు రాత్రింబవళ్లు పని చేస్తున్నాయి ఈ అదనపు వాహనాలకు అనుమతి ఎవరిచ్చారు కర్ణాటక వాహనాల అరాచకం ఇక్కడ వాడుతున్న చాలా వాహనాలు కర్ణాటక రిజిస్ట్రేషన్‌తో ఉన్నాయి వీటికి కనీసం ( రోడ్ టాక్స్ ) కట్టలేదు ఇన్సూరెన్స్ లేదు ఫిట్నెస్ సర్టిఫికెట్లు లేవు పక్క రాష్ట్రం నుండి వచ్చి మన నిబంధనలను ఉల్లంఘిస్తుంటే ( ఆర్టీఓ )అధికారులు ఏం చేస్తున్నారు ఆర్టీవో నిద్రపోతున్నారా అనుమతి పత్రంలో లేని వాహన నంబర్లతో యథేచ్ఛగా రవాణా జరుగుతున్నా నారాయణపేట ఆర్టీవో గారు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక అక్రమార్కులతో ఉన్న కుమ్మక్కా నిబంధనల ఉల్లంఘన ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకే అనుమతి ఉన్నా పరిమితికి మించి ట్రిప్పులు వేస్తూ నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు మా డిమాండ్ వెంటనే నారాయణపేట జిల్లా







కలెక్టర్ గారు మరియు ఆర్టీవో అధికారులు స్పందించి అనుమతి లేని ఆ 4 హిటాచీలను 15 టిప్పర్లను సీజ్ చేయాలి పత్రాలు లేని కర్ణాటక బండ్లపై భారీ జరిమానాలు విధించాలి లేనిపక్షంలో జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం ప్రభుత్వ ఆస్తులను దోచుకుంటూ నిబంధనలు అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోం. అని పత్రిక ప్రకటనకు తెలిపిన వాకిటి అంజనేయులు ముదిరాజ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతిరావు పూలే బీసీ సంఘం

# మాధ్వార్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం





మక్తల్ మే 14 (సామాజిక తెలంగాణ)

మక్తల్ నియోజకవర్గం మాధ్వార్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం ఘనంగా నిర్వహించారు గురువారం ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులైన బుడబోయి భీమమ్మ మంగలి రేణుకమ్మ గార్ల ఇందిరమ్మ నూతన గృహాల గృహప్రవేశం అత్యంత ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకిటి శేషగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ కుమార్ హాజరై నూతన గృహాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ప్రతి అర్హుడికి ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు కార్యక్రమంలో ఇతర మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్ల సత్యనారాయణ బాట విశ్వనాథ్ వడ్ల నర్సింహ బుడబోయి బాలు బలిజ సిద్దు గణపురం గోవర్ధన్ మంగలి నగేష్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు లబ్ధిదారులు బుడబోయి భీమమ్మ మంగలి రేణుకమ్మ గార్లు మాట్లాడుతూ తమ చిరకాల సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# పెద్ద వంగర ఉన్నత పాఠశాలలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం

పెద్దవంగర మే 14 సామాజిక తెలంగాణ.

పదవ తరగతి2025-2026 ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతూ,గురువారం పెద్దవంగర ఉన్నత పాఠశాలలో, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా 500 మార్కుల పైన మరియు 500ల మార్కులకు దగ్గరకు ఉన్న విద్యార్థులు 24 మందికి పెద్దవంగర సర్పంచ్ ముదసాని పారిజాత సురేష్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి బుదారపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు..బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషితో మంచి ఫలితాలు సాధించారని, భవిష్యత్తులో మంచి విజయాలు సాదించాలని చెప్పారు. సర్పంచ్ ముదసాని పారిజాత సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, అందరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో



చదివించాలని కోరారు..

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజలింగం, సదయ్య, ముఖేష్, తఖీ పాషా, గౌరీ శంకర్,అంజయ్య, శ్రీధర్ కరుణాకర్,రమేష్, సారయ్య,సువర్ణ, కరుణ, హైమ, పాల్గొన్నారు.

1ఈ.హరి వర్ధన్ రెడ్డి -537
2.ఎన్.రాఘవి-536
3.టీ. అమృత వర్షిని -529
4.ఈ. ఐషు-529
5.ఈ.రాజేష్-524
6.ఏం డి .అప్సాన -523
7.ఎం.సృజన-523
8.జి.నందకిషోర్ -522
9.ఏం డి.సమ్రీనా -518
10. సిహెచ్ .చరణ్-517
11.టీ. సాయికుమార్ -516
12.జె. సాత్విక్-514
13జె.వైష్ణవి-514

# జమ్మికుంటలో బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 14 మే 26

జమ్మికుంట పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన నాయినేని లక్ష్మీ, 16వ వార్డుకు చెందిన మల్లెపు స్వప్నకు ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫిరోజ్, కుతడి తిరుపతి, చందా రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య



మహమ్మదాబాద్ మే 14 (సామాజిక తెలంగాణ)

మండల పరిధిలో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య పాల్గొన్నారు. మహమ్మదాబాద్, గాధిర్యాల్ గ్రామాల్లో నిర్వహించిన పెళ్లి కార్యక్రమాలకు హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కొంతసేపు గడిపిన చంద్రయ్య అనంతరం విందు భోజనాలు స్వీకరించారు. ఈ.కార్యక్రమంలో. జి ఆంజనేయులు, ఎన్ కృష్ణయ్య, ఎన్ మొగులయ్య, ఎన్ లక్ష్మీకాంత్, టి శ్రీనివాసులు, జి అంజలయ్య, మల్కయ్య, యాదయ్యతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కరీంనగర్ ఐటీఐ, ఏటీసీల్లో ప్రవేశాలకు పోస్టర్ విడుదల




సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 14 మే 26

లకరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐలు, ఏటీసీల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ ఐటీఐలతో పాటు ప్రభుత్వ ఏటీసీల్లో కూడా అర్హులైన విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ కె. అశోక్ కుమార్ ప్రకటన ప్రకారం, ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (జ్యూరూ), డ్రెస్సు మేకింగ్, వెల్డర్, మెకానిక్ ఆటో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఐఓటీ టెక్నీషియన్ (స్మార్ట్ అగ్రికల్చర్), వర్చువల్ అనలిసిస్ అండ్ డిజైన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, అడ్వాన్స్డ్ సీఎన్‌సీ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ ఆటోమేషన్ కంట్రోల్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తెలంగాణ ఐటీఐ అధికారిక వెబ్‌సైట్?? ద్వారా రూ. 100 ఫీజు చెల్లించి వచ్చే నెల 8వ తేదీలోపు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సెస్సీ ఉత్తీర్ణత అర్హతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎం.డి. ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మద్ సలీం పార్థివ దేహానికి నివాళులు. కుటుంబాలకు పరామర్శ



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 14 మే 26



జమ్మికుంట పట్టణ పరిధిలోని ధర్మారం ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మద్ సలీం పార్థివ దేహానికి స్థానిక శాసన సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన మైస సురేందర్, మారపల్లి దేవేందర్ కుటుంబాలను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, మైస రవి, గాజుల భాస్కర్, చింతల శ్రీనివాస్, పాతకాల రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక సంక్షేమ వారధి, సారధి
# సలగల. రమేష్ కు ఏ జి యం గా.పదోన్నతి

**-శాలువాతో ఘనంగాస త్కరించి పూలమొక్క అందించి ఆయన సేవలుకొని యాడుతూ మిఠాయిలు తినిపిస్తూ**

**-శుభాకాంక్షలు తెలిపిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి. వెంకటేశ్వర్లు**

.సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ మే14.



.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు సింగరేణి కార్మిక సంక్షేమం, సంస్థ ప్రగతినే ధ్యేయంగా విధుల పట్ల అత్యంత అంకితభావం ప్రదర్శించే ఏరియా అధికార ప్రతినిధి సలగల.రమేష్ డి జి యం పదవి నుంచి ఏ జి యం గా పదోన్నతి పొందడం పట్ల ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నాడు ఆయనను శాలువాతో సత్కరించి పూల మొక్క ద్వారా.మిఠాయి అందించి స్థానిక జి యం కార్యాలయం లో శుభాకాంక్షలు అందించారు..సంక్షేమ రంగంలో అపారమైన అనుభవం,సంస్థ పై గౌరవం వృత్తినే దైవంగా భావించే అత్యుత్తమ క్రమశిక్షణ గల నీతి, నిజాయితీ పట్టుదల కలిగిన అత్యుత్తమ అధికారిగా గుర్తింపు పొందిన సలగల రమేష్ కు ఏ జి యం గా పదోన్నతి లభించడం ఆయన పనితీరుకు నిదర్శనం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు...1996 లో ఎక్స్ టర్నల్ ద్వారా మేనేజ్ మెంట్ ట్రైనిగా బెల్లంపల్లి ఏరియాలో బాధ్యతలు స్వీకరించిన ఆయన రామగుండం ఏరియాలో వెల్ఫేర్ ఆఫీసర్ గా సంస్థకు, కార్మిక వర్గానికి సేవలు అందించారని 2009 వ సంవత్సరంలో డి వై పి యం గా పదోన్నతి పై మణుగూరు ఏరియాకు వచ్చిన ఆయన కార్మిక సంక్షేమ రంగం లో విప్లవాత్మక మార్పులు తీసుక రావడం జరిగిందని కార్మికులకు, సంస్థకు ఆ సమయంలో మెరుగైన ప్రయోజనాలు కల్పించడం లో ఆయన పాత్ర మరువలేనిదని నేడు కొండాపురం భూగర్భ గని నందు కార్మికులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించే సొసైటీ ఆయన హయంలోనే ఆనాడు రూపకల్పన చేయడం జరిగిందని గుర్తు చేశారు 2016 వ సంవత్సరం లో పర్సనల్ మేనేజర్ గా పదోన్నతి పొంది కార్పొరేట్ లో అత్యుత్తమ సేవలు అందించారని ఆ తర్వాత 2019 వ సంవత్సరం లో రామగుండం 01 ఏరియా కు బదిలీ పై వెళ్ళి అక్కడ సేవలు అందించి డి జి యం పర్సనల్ పదోన్నతి పై 2021 వ సంవత్సరం లో మణుగూరు ఏరియాకు రావడం జరిగిందని ఆనాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ పని తీరు కనబరుస్తూ నిరంతరం ఏరియా ప్రగతి ,కార్మిక సంక్షేమం పై ఆలోచనలు చేస్తూ ఏరియాలో అద్భుతమైన కార్మిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అంకిత భావ సేవలు కార్మిక వర్గం ఎన్నటికి మరువరని అలాంటి అత్యుత్తమ అధికారి, అపార అనుభవం కలిగిన పట్టుదల కలిగిన అధికారి మణుగూరు ఏరియా లో కార్మిక సంక్షేమ సేవలు అందించడం స్ఫూర్తి దాయకం అని ఆయన సేవలకు గుర్తుగా నేడు ఏ. జి యం గా పదోన్నతి లభించడం ఆయన పనితీరుకు గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన సేవలు వారంత కొనియాడారు.., ఆయనకు ఉన్న అపార అనుభవం ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద వందలాది షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన బ్యాక్ లాగ్ కేటగిరి పోస్ట్ లను అర్హులతో భర్తీ చేయించి వారందరి ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం జరిగిందని తెలిపారు. ఏరియాలో పారదర్శకంగా కేటగిరి పోస్ట్ లు ,ప్రతి ఏటా భర్తీచేస్తున్నారని క్వార్టర్ కౌన్సిలింగ్ లో కూడా అనేక కొత్త మార్పులు చేపట్టడం జరిగిందని ఏ సంక్షేమ పాత్ర తీసుకున్న ఆయన పనితీరు కనబడుతుందని తెలిపారు..ఏరియా నిర్దేశించిన ఉత్పత్తి ,ఉత్పాదకత లక్ష్యాల సాధన లో ఇండస్ట్రియల్ రిలేషన్స్ సంబంధాలను కార్మిక సంఘాల నాయకులతో కొనసాగిస్తూ ఏరియా ప్రగతికి ఎంతగానో దోహదపడుతున్నారని పాత కార్మికులు కొత్తగా వచ్చిన యువ కార్మికులు ఏరియా అధికారులతో పాటు ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల వారితో మంచి ప్రజా సంబంధాలు కలిగి ఉండటం ఏరియా ప్రగతికి కార్మిక సంక్షేమానికి ఆయన పనితీరు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు.. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వారంత ఆకాంక్షించి శుభాకాంక్షలు అందించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, దిశెట్టి రమేశ్, మస్తాన్, పి కె నాగరాజు, పడ్డం శ్రీనివాస్, కటారి ప్రసాద్ సర్వే నరేష్, ఇమ్రాన్ ఖాన్, కళ్యాణ్ కుమార్, రాజేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కుల బహిష్కరణ, కులం కట్టడి పై పెద్దలు అధిక రుసుం చెల్లించినట్లయితే వారిని చట్టబద్ధంగా కుల పెద్దలను జైలుకు పంపించడం జరుగుతుంది- పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎసిపి మడత రమేష్

మే 14 సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మర్మారు గ్రామపంచాయతీ పరిధిలోని ముర్మారు గ్రామపంచాయతీ కార్యాలయం లోకుల బహుస్కరణపై విచారణకు హాజరైన గోదావరిఖని ఎసిపి మడత రమేష్,రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, సిఐ కృష్ణకుమార్,ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నక్క కొమురయ్య కుటుంబాన్ని అతని సామాజిక తరగతికి కి చెందిన సంఘ నాయకులు వెలివేశారని నక్క కొమురయ్య అంతర్గం పి ఎస్ లో పిర్యాదు చేశాడు.గత నాలుగు సంవత్సరాలుగా నక్క కొమురయ్య కుటుంబానికి శుభకార్యాలకు మంచి చెడుకులకు దేవుని కొలువులకు ఆహ్వానం ఇవ్వకుండా,సంఘ నాయకులు అడ్డుకుంటున్నారని ఉన్నతాధికారులకు పిర్యాదు చేశాడు.ఈ నెల కొమురయ్య ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు చేయగా వారి ఆదేశాలతో రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సంయుక్తం గా ముర్మారు గ్రామ పంచాయతీ కార్యాలయం లో బాధితులు గ్రామస్థులు సమక్షం లో విచారణచేపట్టారు. కుల బహిష్కరణ నేరమని ఏ కులం లో నైనా ఎవరైనా కులబహిష్కరణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో గంగయ్య ఎసిపి మడత రమేష్ హెచ్చరించారు.అలాగే ప్రతి వ్యక్తికి సివిల్ రైట్స్ ఉంటాయని ఎసిపి మడత రమేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి రాజ్యాంగం ఇచ్చిన వ్యక్తిగత పౌర హక్కులు ఉంటాయి.... ఆధునిక సమాజం లో కులకట్టడి పేరున ఎవరి హక్కులకు భంగం కలిగించిన కులబహిష్కరణ చేసిన తీవ్రమైన నేరం గా పరిగణించ`బడుతుంది.కుల సంక్షేమం కోసం ఉండే సంఘాన్ని వ్యక్తిగత కక్ష్య సాధింపులకు వివక్ష కు గురిచేస్తే కుల కట్టడి అనే అంశం చట్టబద్ధం కాదని,వారిపై చట్టబద్ధం గా కఠిన చర్యలు తీసుకుంటాము...ఎవరైనా కులబహిష్కరణ గురైతే స్థానికం గా ఉండే పోలీస్ అధికారులను సంప్రదించండి. మేజర్ లు అయినవారికి వివాహ హక్కు ఉంటుందని ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూకులం పేరిట వివక్ష అణచివేత అవమానాలకు ఎవరైనా గురి చేస్తే స్థానిక ఎమ్మార్వో దృష్టికి తీసుకురండి.మేజర్ లు అయిన వారికి వివాహ హక్కు ఉంటుంది.కులాంతర వివాహాలు చేసుకున్నారని కుల కట్టడి పేరున ఎవరైనా వేదింపులకు గురిచేస్తే రెవెన్యూ అధికారి అంతర్గాం తహసిల్దార్, స్థానిక పోలీసు అధికారులకు నిర్భయం గా పిర్యాదు చేయాలని పెద్దపల్లి జిల్లా ఆర్డీవో, ఏ సి పి మడత రమేష్ గ్రామంలోని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అంతర్గం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎ సి పి రమేష్,రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కుమార్, అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగే వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ గ్రామ ప్రజలు,వివిధ శాఖల అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**-మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్..**

మందమర్రి మే 14: (సామాజిక తెలంగాణ)




ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను ఆదరించి బలోపేతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ అన్నారు. గురువారం చిర్రకుంట గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామటెంకి శ్రీలత తిరుపతి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంద న్నారు. విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించడం జరుగుతుంద న్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి చిన్నారులను ప్రభుత్వ బడుల్లో చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సమీనా సుల్తానా,సంతోష్, పంచాయతీ కార్యదర్శి రమేష్,కాంగ్రెస్ నాయకులు సంపత్ రావు,దుర్గం సుధాకర్,దుర్గశీ సాగర్, రామటెంకి కమలాకర్, సల్లూరి రాజశేఖర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవముగా శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**- పాల్గొన్న తెలంగాణ తొలి స్పీకర్,విశ్వకర్మ ముద్దుబిడ్డ సిరికొండ మదుసూధనాచారి**





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 14

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు లో ఉన్న విశ్వకర్మ కాలనీలో నూతనముగా నిర్మించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయము ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబ, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం ఘనముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి స్పీకర్, విశ్వకర్మ ముద్దుబిడ్డ సిరికొండ మధుసూదనా చారి పాల్గొని, అనంతరం వారు మాట్లాడుతూ.. నేను ఈ కళ్యాణ మహోత్సవానికి రావడానికి చాలా అదృష్టంగా భావిస్తున్నాను. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రపంచానికే జ్ఞానాన్ని అనగా ఆధ్యాత్మిక జ్ఞాన బోధన చేసిన గొప్ప అధ్యాత్మిక వేత్త అన్నారు. స్వామి వారు తన కాలజ్ఞాన బోధనల ద్వారా సమాజాన్ని జాగ్రుతపరచడమే కాకుండా సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాలని ప్రజలకు వివరించి వాటిపైన కొరడా జులిపించారు అని అన్నారు. ఆధ్యాత్మిక జీవనం అంటే అందరూ సోదర భావంతో మంచి కర్మలు చేసి జీవించడమే అన్నారు.స్వామి వారు అందించినటువంటి బోధనలో అప్పుడే చెప్పెను బ్రహ్మం గారు అనే నానుడి ప్రజల్లో ఆనాటి నుండి నేటి వరకు అంతేకాకుండా భవిష్య తరాలకు కూడా వినిపిస్తుందని చెప్పారు. స్వామి వారు బోధించిన కాలజ్ఞానం, కాళికాంబ హంస కాళికాంబ మొదలైన సాహిత్యం ప్రజల హృదయాలలో అనగా అన్ని వర్గాల ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా అమ్మ ప్రేమ మరియు భక్తి ఇవి రెండు ఎప్పుడు కూడా కల్తీ కాకూడదు అని చెప్పారు. సమాజంలో రెండు రకాల మనుషులు ఉంటారని మొదటి రకం దాతలు రెండో రకం గ్రహీతలని, కానీ ఇచ్చేవారు లేదా దాతలు మరణానంతరం కూడా జీవించి ఉంటారని పుచ్చుకున్న వారు లేదా గ్రహీతలు వారు మరణించినంతవరకే వారి జీవించి ఉంటారని ఒక గొప్ప దాతృత్వ భావాన్ని తెలియజేశారు.అనేక దేవాలయాలు అనేక సందర్భాల్లో విశ్వకర్మ బంధువులు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాలకు ఆహ్వానించినప్పుడు వెళ్లడం జరిగింది కానీ ఈరోజు నా జీవితంలో ఎన్నడూ జరగాని నా మనసు పైన ముద్ర వేసినటువంటి అపురూపమైనటువంటి ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం కలిగించింది అని అన్నారు.ఈ మున్సిపల్ పట్టణంలో ఎంతో శ్రమకు ఓడ్చి ఈ బ్రహ్మంగారి దేవాలయాన్ని మీరు కట్టుకోవడం ఆ నిర్మాణానికి సహకరించిన కార్యవర్గ సభ్యులకు దాతలకు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల మే 14, (సామాజిక తెలంగాణ)

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని లక్షట్ పేట్,జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని సుముఖ గోదాము, మండల కేంద్రంలోని జయలక్ష్మి రైస్ మిల్ లను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని,సంబంధిత రైస్ మిల్లర్లు,అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు.రైస్ మిల్లర్ల యజమానులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ, ఆశా వర్కర్లకు రెట్టింపు భారం రెగ్యులర్ విధులకు అదనంగా సర్వే బాధ్యతలు

**-బహుళ విధులు సరికాదు సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జె.చంద్రశేఖర్**




సామాజిక తెలంగాణ కీసర 14.5.26

అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు జనగణన, రోజువారి వీధిలోతో పాటు సర్వే విధులను ఒకేసారి అప్పగించడం వల్ల తీవ్ర పనిభారం పెరిగిందని, క్షేత్రస్థాయిలో సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ పేర్కొన్నారు. రెగ్యులర్ విధులతో పాటు అదనపు బాధ్యతలు మోపడం ఆచరణ సాధ్యం కాదని, ప్రభుత్వం వెంటనే పనిభారం తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఒకవైపు పాఠశాల విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ బాధ్యతలు అప్పగిస్తూనే, మరోవైపు జనగణన విధులు కూడా అప్పగించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పని ప్రదేశాలు దూరంగా ఉండటం, ప్రయాణ సమయం ఎక్కువ కావడం వల్ల వారు క్షేత్రస్థాయికి చేరేసరికి మధ్యాహ్నం అవుతోందని, అదే సమయంలో జనగణన పనులు నిర్వహించడం ఆచరణలో కష్టసాధ్యంగా మారిందన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫీల్డ్‌లో జనాభా లెక్కలు సేకరించాలనే ఆదేశాలు ఉండగా, మరోవైపు ఇంటింటికీ తిరిగి విద్యార్థులకు మెటీరియల్ అందజేయాల్సి రావడం సాధ్యం కాదన్నారు. వేలాది జనాభా ఉన్న ప్రాంతాల్లో కొద్దిమంది అంగన్వాడీ టీచర్లతో భారీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం అసాధ్యమని పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయులకు కూడా బోధన బాధ్యతలను పక్కనబెట్టి సర్వేలు, ప్రచార కార్యక్రమాల్లో నిమగ్నం చేయడం వల్ల విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని చంద్రశేఖర్ హెచ్చరించారు. ఇదే సమయంలో ఆశా వర్కర్లకు రెగ్యులర్ విధులతో పాటు బీఎల్, హెచ్ఎల్డీ సర్వే డ్యూటీలు అప్పగించడం, దూర ప్రాంతాల్లో విధులు వేయడం, 4జీ స్మార్ట్‌ఫోన్ తప్పనిసరి చేయడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని కూడా సర్వేలకు పంపించడం అమానుషమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే సమన్వయం పాటించి ఉపాధ్యాయులకు జనగణన లేదా బడిబాటలో ఏదో ఒక విధి నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఆశా వర్కర్లపై అదనపు భారం తగ్గించే చర్యలు చేపట్టాలని జె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య.



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మే 14,( సామాజిక తెలంగాణ ).

చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో గురువారం రోజున తెలంగాణ రైతు సేవ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రామ సర్పంచ్ పామేన రాములు తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ ద్వారా అన్ని రకాల విత్తనాలు, పురుగుల మందులు, వ్యవసాయ పనిముట్లు రైతులకు, సబ్సిడీ పై అందించడం జరుగుతుందన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా ఉండేందుకు తెలంగాణ రైతు సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతు సేవా కేంద్రం ద్వారా మెరుగైన సేవలను అందిస్తూ, రైతుల నమ్మకాన్ని పెంచేలా నిర్వాహకులు వ్యాపారం కొనసాగించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, నిర్వాహకులు పామేనా శేఖర్, రైతులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

**-రాష్ట్ర గనులు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.**







మందమర్రి, మే 14: (సామాజిక తెలంగాణ)

సింగరేణి అభివృద్ధికి ఉద్యోగులు,అధికారులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర గనులు,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు. మందమర్రి ఏరియాలోని కేకే5 గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డ్ గ్రహీతలు ఏడుకోల పవన్ కుమార్,పుల్లూరి లక్ష్మణ్ ల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్ట లేనిదని కొనియాడారు. గనిపై పనిచేసే ప్రతి కార్మికుడు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సంస్థ పురోభివృద్ధికి బాధ్యతగా కృషి చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు లోబడి, రాబోయే కోల్ బ్లాక్ టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొంటుందని అన్నారు.నూతన గనులు ప్రారంభించడం ద్వారానే నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ఫేజ్-2ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ఫేజ్-2 ద్వారా సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందన్నారు. అటవీ శాఖ అనుమతులు రాగానే గని పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ మంత్రి మార్గ దర్శకత్వంలో ఏరియాను ఉత్పత్తి,రక్షణలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. శ్రమశక్తి అవార్డు గ్రహీతలు పవన్ కుమార్,లక్ష్మణ్ లు ఇతర కార్మికులకు స్ఫూర్తిదాయకం అని ఆయన స్పష్టం చేశారు. గనిలో భద్రతను పాటిస్తూనే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో కార్మికులు భాగస్వాములు కావాలన్నారు .కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉంటుందనీ ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గాని కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేపట్టారు.అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి ఏరియా జిఎం,గని అధికారులతో కలిసి గనిలోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, డిసిసి అధ్యక్షులు రఘునాథరెడ్డి,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు కాంపెల్లి సమ్మయ్య,దేవి భూమయ్య,కేకే--5 గని మేనేజర్ శంభునాథ్ పాండే,కార్మిక సంఘాల నాయకులు,సింగరేణి అధికారులు,ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిని పెంచడమే ప్రధాన లక్ష్యం

**-సింగరేణి మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ**



మందమర్రి మే 14, (సామాజిక తెలంగాణ)

ఉత్పత్తిని పెంచడమే ప్రధాన లక్ష్యమని మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 18 నుండి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఏరియాలో నాయకులు,కార్మికుల మధ్య సమన్వయం పెంచుకునేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయని ఆయన సూచించారు.ఈ సమావేశాల ఉద్దేశం ఉత్పత్తి ఉత్పాదకత పెంచడమే ప్రధాన లక్ష్యమని ఆయన సూచించారు.రాబోయే రోజుల్లో సింగరేణిలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతి ఒక్క కార్మికుడు చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేయాలని అన్నారు. సంస్థ అభివృద్ధి చెందితేనే మనం సంతోషంగా ఉంటామని,ఈ సమావే శాలో ముఖ్యంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ నాయకులతో కలిసి చర్చిస్తామని అనంతరం వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు,కార్మిక సంఘం నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల మే 14 (సామాజిక తెలంగాణ)
హైదరాబాద్ లోని బేగంపేటలో గల హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలో 2026-2027 సంవత్సరానికి 1వ తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్ కులములకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు జిల్లా నివాసులై ఉండి జూన్ 1,2019 నుండి మే 31,2020 మధ్య జన్మించి ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా మీసేవ/ మున్సిపల్ కార్పొరేషన్/ తహసిల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల రూపాయలు,పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ,జనన తేదీ, నివాస ధ్రువపత్రాలు, రేషన్ కార్డు,ఆధార్ కార్డు జత చేసి ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని,జూన్ 1వ తేదీన డ్రా పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ కార్యాలయంలో పనివేళలలో సంప్రదించాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .

# జాగృతి డిగ్రీ &పీజీ కళాశాల లో మెగా జాబ్ మేళా

భువనగిరి,మే 14 సామాజిక తెలంగాణ
భువనగిరి పట్టణం లోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో మ్యాజిక్ బస్ ఇండియా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల,ప్రిన్సిపాల్ సింగణబోయిన మల్లేశం తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు అన్నపూర్ణ,ముత్తుట్ ఫైనాన్స్ మెడ్ ప్లస్,బెల్ స్టార్,శ్రీరామ్ ఫైనాన్స్,మెడ్ ప్లస్,సిప్స్ మరియు అనేక ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. అదే విధంగా ట్రైనింగ్ తో పాటు ప్లేస్ మెంట్స్ కూడ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున డిగ్రీ,మరియు ఇంజనీరింగ్ పూర్తి చేసిన నిరుద్యోగులు ఈ సదవకా శాన్ని వదులు కోకుండా జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగాలు పొందగలరని కోరారు.

# చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్







సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 14.
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారు, గురువారం రోజున చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కార్యాలయమును సందర్శించడం జరిగింది. మార్కెట్ యార్డులో ధాన్యం రాశులను, ధాన్యమునకు కేటాయించిన గోదాములను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఐకెపి సిబ్బందితో మాట్లాడడం జరిగింది. త్వరగా తూకాలు వేయడం కొరకు, తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, స్థానిక ఆర్డీవో వి. శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, స్థానిక ఎమ్మార్వో మీరాబాయి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, అధికారులు, కార్యాలయ సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ రవాణాపై నిఘా. రైతులకు అండగా పోలీసులు: సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

**-అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం.**



సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం తేది:14/5/2026. (సామాజిక తెలంగాణ)
వరి ధాన్యం తరలింపులో రైతులకు పోలీసులు సహకారిగా ఉండాలని, ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పోలీసు అధికారులకు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు తెలిపారు. జిల్లాలో ఐకెపి కేంద్రాల నుండి వరి ధాన్యం ఎగుమతి, మిల్లర్ల వద్ద దిగుమతి, వరి ధాన్యం రవాణా సౌకర్యం, వరి ధాన్యం అక్రమ రవాణా లాంటి అంశాలకు సంబంధించి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ అధికారులతో ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. వరి ధాన్యాన్ని తరలించే విషయంలో వాహనాలు సమకూర్చడంలో రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరించాలని, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అకాల వర్షాలకు వరి ధాన్యం తడవకుండా రైతులను అప్రమత్తం చేయాలని కోరారు. జిల్లాలోకి అంతర్ రాష్ట్ర సరిహద్దు నుండి అక్రమంగా వరి ధాన్యం ప్రవేశించకుండా నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణా నిరోధించడంలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల నందు పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇసుక పిడిఎస్ బియ్యం పశువులు వరి ధాన్యం లాంటి అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బీ డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దుంఅలీ, ఇన్స్పెక్టర్లు, శివశంకర్, చరమందరాజు, రామకృష్ణా రెడ్డి, రాజశేఖర్, ఎస్సైలు ఏడుకొండలు, శివతేజ, నవీన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# మీడియాపై అనుచిత వ్యాఖ్యలు సహించం

**-జర్నలిస్టులను అవమానించిన వీరన్నపై కాంగ్రెస్ కఠిన చర్యలు తీసుకోవాలి.**
**- వీరన్నపై పార్టీ చర్యలకు డిమాండ్.**
**టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.**



మహబూబాబాద్ మే 14 సామాజిక తెలంగాణ):
జర్నలిస్ట్ సమాజం ఆత్మగౌరవానికి భంగం కలిగించేవిధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ వీరన్న నాయక్ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట్ లకు డాక్టర్ వీరన్న బహిరంగ క్షమాపణ చెప్పాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ..అంశంపై కురవి మండల జర్నలిస్ట్ లతో గురువారం మాట్లాడిన అనంతరం జిల్లాప్రదానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి పదవిలో ఉండి.., బిజేపి ఎంపి తో కురవి ఆలయంలో పూజాకార్యక్రమంలో పాల్గొనడం.., సెల్ఫీలు దిగడం డాక్టర్ వీరన్ననాయక్ బహిరంగంగానే చేసారన్నారు. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ కురవి మండలానికి చెందిన జర్నలిస్ట్ సహదేవ్ వార్త రాసాడని.., దానికి వివరణ ఇచ్చుకునే ప్రయత్నమో.., లేదంటే ఎందుకు సెల్ఫీలు దిగాల్సివచ్చిందో తెలియజేయకుండా..., తానే జర్నలిస్ట్ లపై సోషల్ మీడియాలో ప్రతిదాడికి దిగాడని, సహదేవ్ తోపాటు..., జర్నలిస్ట్ లందరిని పలుచని చేసే విధంగా పోస్టింగ్ లు చేయడమేకాకుండా, జర్నలిస్ట్ ల సామాజిక గౌరవాన్ని, వృత్తిపరమైన విలువలను పట్టించుకోకుండా డాక్టర్ వీరన్న వ్యాఖ్యలు చేసారన్నారు. అయినప్పటికీ ఈ..విషయాన్ని వివాదం చేయకూడదని, కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే చర్చించాలని ఆలోచనతో కురవి మండల జర్నలిస్ట్ లు ప్రయత్నం చేసినా..., డాక్టర్ వీరన్న పద్ధతిలో మార్పురాలేదని, పార్టీ ముఖ్యనాయకులు చెప్పిన పట్టింపులేని దోరణితో వ్యవహరిస్తున్నాడని శ్రీనివాస్ అన్నారు. మార్పు రావాలని., చేసిన తప్పిదాన్ని తెలుసుకొవాలని, జర్నలిస్ట్ ల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ జర్నలిస్ట్ లతో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారని వారి స్వంత నియోజకవర్గంలో కాంగ్రెస్ రాష్ట్రస్థాయి నాయకుని తీరు ఇలా ఉండడం విచారకరమని శ్రీనివాస్ తెలిపారు. సంఘటన జరిగి చాలారోజులైన ఇప్పటివరకు సంయమనంతోనే వ్యవహరించామని గుర్తుచేసారు. చేసిన తప్పును, పొరపాటు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోనట్లయితే.., మొదట డోర్నకల్ నియోజకవర్గవ్యాప్తంగా, తర్వాత మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లను అందరిని కలుపుకొని నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రదానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి హెచ్చరించారు.

# మోడీ పాలనలో ఆర్థిక సంక్షోభశీ దిశగా భారత్

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు.**




డోర్నకల్ మే 14 సామాజిక తెలంగాణ)::
మోడీ తమ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలకు నీతులు వల్లే వేస్తు, ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం డోర్నకల్ పట్టణ కౌన్సిల్ సమావేశం జన్నె స్వామి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్ అని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నానని గొప్పలు చెప్పుకున్న ప్రధాని మోడీ, నేడు ప్రజలకు బంగారం కొనొద్దు పెట్రోల్ డీజిల్ వాడకం తక్కువ చేయాలి, విదేశీ ప్రయాణాలు తగ్గించాలనే నీతి సూక్తులు వల్లే వేస్తు, తమ 12 సంవత్సరాల పాలన వైఫల్యాలను, దివాళ కోరు విధానాలను కప్పిపుచ్చుకోవడానికి నాటకాలు మొదలుపెట్టాడని తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక సంక్షోభం నెలకొన్నప్పుడు పేద, మధ్య తరగతి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా కోటీశ్వరులపై రెండు నుంచి ఐదు శాతం పన్నులు వేయాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నా పట్టించుకోకుండా కార్పొరేట్లతో కుమ్మక్కై ఆర్థిక వ్యవస్థను దిగజార్చుతూ డీజిల్, పెట్రోల్ ఇతర వస్తువుల ధరలు భారీగా పెంచడానికి కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. డోర్నకల్ పట్టణ కన్వీనర్ గా ఎల్లవుల నరసింహారావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈయన గతంలో పార్టీలో చురుకైన పాత్ర పోషించి, పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగశీ పొంది పదవీ విరమణ అనంతరం సిపిఐ లో తిరిగి చేరి పట్టణ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పెరుగు దలకు, సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు నిర్మిస్తానని, జిల్లా నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి తురక రమేష్ సీనియర్ నాయకులు కే ప్రబెష్, కే ప్రభాకర్, ఎస్.కె మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలి

**- బూర్గు కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**





**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మే 14.**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ పై లైంగిక దాడికి పాల్పడిన, ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... 17 ఏండ్ల బాలికను మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నాడని కేసు నమోదైనప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కుమారుడి పై వచ్చిన ఆరోపణలు కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బేటీ బచావో అని చెప్పే కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏమీ మాట్లాడట్లేదు, ఫోక్సో కేసు ఉన్న నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు చీక సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, చీర్క అలివేలు, బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రామచంద్రం, బాలగోని బాలరాజు, ఫకీర్ పెంటారెడ్డి, జగ్గం అంజయ్య, పాల్గొనడం జరిగింది .

# నీట్ పరిక్ష రద్దుతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం

**-.భాద్యులపై కఠిన చర్యలు తీసుకో వాలి...**

**-ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..**



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మే 14..**
దేశ వ్యాప్తంగా నిర్వహించిన నీట్ -యూజీ 2026 పరీక్షను ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేయడం లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమే.పరిక్షా వ్యవస్థలో వరుసగా జరుగుతున్న లోపాలు,పేపర్ లీకుల వల్ల విద్యార్థులలో నమ్మకాన్ని దెబ్బతిస్తున్నాయి.ద్యార్థులు ఎంతో కష్టపడి చదివి పరిక్ష వ్రాస్తే ప్రభుత్వ అసమర్థతో లీకుల పేరుతో రద్దు చేయడం వారి తల్లిదండ్రులకు మోయలేని ఆర్థిక భారం విద్యార్థులకు తీరని నష్టం, ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారంతా నెలల తరబడి కష్టపడి సిద్ధమై తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు నీట్ పరిక్ష నిర్వాహణలో జరిగిన నిర్లక్ష్యానికి బాద్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని ఇక ముందు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి,ఎన్ టిఏకు డిమాండ్ చేస్తున్నానని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం డిమాండ్ చేశారు.

# నీట్ పేపర్ లీకేజీ పై జహీరాబాద్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

**-నీట్ నిర్వహణలో కేంద్రం అట్టర్ ప్లాప్**

**-యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి**




**జహీరాబాద్/సామాజిక తెలంగాణ న్యూస్ మే14 :**
పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నీట్ యూజీ-2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీపై జహీరాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ పెద్దసంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా,అసెంబ్లీ అధ్యక్షులు నరేష్ గౌడ్,పట్లోళ్ళ.నాగిరెడ్డి గార్లు మాట్లాడుతూ... నీట్ యూజీ-2026 నిర్వహణలో కేంద్రం అట్టర్ఫ్లాప్ అయిందని విమర్శించారు.నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షా పత్రం లీకేజీతో దేశంలోని దాదాపు 23లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. లీకేజీ వ్యవహారంలో ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని ఆరోపించారు. 2021, 2024ల్లో జరిగిన లీకేజీల నుంచి గుణపాఠం నేర్చుకోలేదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు పేపర్ లీకేజీలకు కేరాఫ్గా మారాయని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా లీకేజీ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ బబ్లూ,ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,ప్రేమ్ సింగ్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,సోహేల్,ఆయా మండల అధ్యక్షులు రాఘవేందర్, సునీల్,ప్రధాన కార్యదర్శులు మోహీన్, నాయకులు సంతోష్ రెడ్డి, ఖాదర్, కార్తీక్, అక్బర్, అభిలాష్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు .

# వరి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

**-రైస్ మిల్లుల్లో రోజుకు 15 లారీల దిగుమతి తప్పనిసరి అధికారులకు స్పష్టీకరణ.**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 14, (సామాజిక తెలంగాణ):**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు, గోదాములకు యుద్ధప్రాతిపదికన తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని సుముఖ గోదాము, జయలక్ష్మి రైస్ మిల్లును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ల వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యానికి, పొరపాట్లకు తావివ్వకూడదని, రైస్ మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి తరలించిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో లారీలను సమకూరుస్తామని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరాయంగా సాగేందుకు మిల్లర్లు అధికారులకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# పెద్దతండాలో పెళ్లి వేడుకలకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజానేత.**

**- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.**



**కురవి, మే 14 సామాజిక తెలంగాణ):**
డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండల పెద్దతండ గ్రామం గురువారం వివాహ వేడుకల సందడితో కళకళలాడింది. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ గ్రామంలో నిర్వహించిన పలు వివాహ, రిసెప్షన్ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామ ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికి ఆత్మీయంగా ఆహ్వానించారు. ముందుగా పెద్దతండ గ్రామానికి చెందిన మాలోత్ ఆలు కుమారుడు నగేష్ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న సత్యవతి రాథోడ్ వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ బంధం పరస్పర ప్రేమ, నమ్మకం, కుటుంబ విలువలతో బలపడాలని ఆకాంక్షించారు. అనంతరం గూగులోత్ కోటేష్ కుమార్తె అనిత వివాహ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ బంజారా సంస్కృతి ప్రతిబింబించేలా నిర్వహించిన వివాహ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనగా, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలకు ఉత్సాహాన్ని తీసుకొచ్చారు . కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందుతో పాటు రాష్ట్ర బీఆర్ఎస్ యువనాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్, సునీల్ రాథోడ్, డాక్టర్ సతీష్ రాథోడ్, సిరి నాయక్, బండ బిక్షం రెడ్డి, బోడ శ్రీను నాయక్, మన్యు ప్యాట్నీ, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బానోత్ హరి నాయక్, గండి వీరేందర్ గౌడ్, ఐక్య రాజ్, వినయ్ చంద్ర, శివ, శంకర్, నరేష్, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో సత్యవతి రాథోడ్ ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ సభ్యులను పలకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె రాకతో పెద్దతండ గ్రామం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది.

# పూర్వ విద్యార్థులకు ఆర్టీఎఫ్ చెక్కుల పంపిణీ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులకు అవగాహన




**ఆమనగల్, మే 14 సామాజిక తెలంగాణ):**
ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆమనగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులకు ఆర్టీఎఫ్ చెక్కులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి స్వయంగా చెక్కులను పంపిణీ చేశారు.తరువాత ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు కళాశాలలో ప్రవేశాలు పొందాల్సిందిగా అవగాహన కల్పిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. "ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ప్రిన్సిపాల్ శర్వాణి సూచించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

# ఎల్.హెచ్.ఎం.ఎస్ యాప్‌తో మీ ఇంటికి రక్షణ






**నంద్యాల, మే 14 సామాజిక తెలంగాణ):**
నంద్యాల పట్టణంలో దొంగతనాల నివారణకు, ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు 'లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్.హెచ్.ఎం.ఎస్)' అనే వినూత్న కార్యక్రమాన్ని రేపటి నుండి ప్రారంభిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ కుమారి ఎం. జావళి ఆల్ఫోన్స్, ఐపీఎస్ ప్రకటించారు. ఈ యాప్ ద్వారా ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో 'వాచ్ రిక్వెస్ట్' పంపితే, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది ఇంటి వద్ద ఉచితంగా అధునాతన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. మోషన్ డిటెక్షన్ సెన్సార్లతో పనిచేసే ఈ కెమెరాలు ఏ చిన్న అలజడి జరిగిన వెంటనే పోలీసులకు అలర్ట్ పంపుతాయి. యాప్ అందుబాటులో లేని వారు 9154877890 లేదా 9552300009 వాట్సాప్ నంబర్లకు సమాచారం అందించవచ్చు. విలువైన నగలు, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని, సొంతంగా సీసీటీవీలు, అలారమ్స్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. "ప్రస్తుతం పరిమిత సంఖ్యలో కెమెరాలు ఉన్నందున ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసులకు సహకరించాలి" అని అడిషనల్ ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన







**యాచారం , మే 14( సామాజిక తెలంగాణ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం "ప్రో!!జయశంకర్ బడిబాట" కార్యక్రమం యాచారం మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదృశ్రీ , ఉపాధ్యాయులు తల్లితండ్రుల సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ అవగాహన ర్యాలీ సర్పంచ్ సుగుణ సంపత్ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణం ఏర్పాటు చేసిన సమావేశంలో మేడిపల్లి నక్కర్త గ్రామంలో 2026 సంవత్సరం 10 తరగతిలో మండల టాపర్ మరియు స్కూల్ టాపర్ గా నిలిచినా మరియు 500 కు పైన మార్కులు వచ్చిన వారికి గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించిన గురువులను కూడా సర్పంచ్ సన్మానం చేశారు .సర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చేరేవిధంగా పిల్లలను ప్రోత్సహిస్తూ 'బడి చూపుదాం - భవితను వెలిగిద్దాం ' ప్రభుత్వ పాఠశాలల - ప్రతిభావంతుల పుట్టినిల్లు అంటూ ప్రజలను చైతన్య పరుస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం, ఉపసర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎర్కలి జ్యోతి, మక్కపల్లి మహేష్, కలకొండ బీరప్ప, ఉపాధ్యాయులు, పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి. రవీందర్ గుప్త, ఏవీజీ ఫౌండేషన్ అధ్యక్షులు గణేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపాటి జంమ్ములయ్య
# పార్థివ దేహానికి నివాళులు

**నందికొట్కూరు, మే 14 సామాజిక తెలంగాణ):**
నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామానికి చెందిన ఆశావర్కర్ శ్యామలమ్మ భర్త తిరుపాటి జంమ్ము లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య, సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డిలు పూలమాల వేసి ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తరువాత సున్నంపల్లి శ్రీనివాసులు, కురువ వెంకటేశ్వర్లు, మాండ్ర పురుషోత్తం రెడ్డి, నాగేంద్ర, కృష్ణ, మద్దిలేటి, ఏసన్న తదితరులు కూడా నివాళులు అర్పించారు.

# బండి భగీరత్ ను వెంటనే అరెస్టు చేయాలి

**- ఆమనగల్లులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**
**- మహిళలకు భద్రత కల్పించలేని ప్రభుత్వం గద్దె దిగాలి**
**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**




**ఆమనగల్లు, మే 14 సామాజిక తెలంగాణ):**
మైనర్ బాలికను లైంగికంగా వేధింపులకు గురిచేసిన కేసులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు ఆమనగల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్ లు ప్రజలు వేలాదిమంది మహిళలతో కలిసి పెద్ద ఎత్తున హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి గుండా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్ బాలికను వేధించిన బండి భగీరత్ ను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. సామాన్యులకు ఓ న్యాయం రాజకీయ అండతో పలుకుబడి కలిగిన ప్రజా ప్రతినిధులకు ఓ న్యాయమా అంటూ నినాదాలు చేశారు. బండి సంజయ్ డౌన్ డౌన్, ఆడపిల్లలకు భద్రత కల్పించని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే క్షమాపణ చెప్పి కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎనుముల రమేష్, ఎంగలి భాగ్యలక్ష్మి, నాగిళ్ల జగన్, పుల్లారెడ్డి అనూష, వీరయ్య, నాయకులు సయ్యద్ ఖలీల్, సైదులు గౌడ్, అమృతం పాండు, సతీష్, శ్రీను, జంతుక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇండిపెండెంట్ సర్పంచ్



**ఆమనగల్లు, మే 14 సామాజిక తెలంగాణ):**
ఆమనగల్లు మండలం అకుతోటపల్లి గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఓర్సు శ్రీనివాస్ తో పాటు వార్డు సభ్యులు గురువారం పట్టణ కేంద్రంలోని కళ్యాణి గార్డెన్ ఫంక్షన్ హాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈమేరకు సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజాపాలన పనితీరు నచ్చి సర్పంచులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేసిందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు ఇవ్వలేదన్నారు. పేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆయా మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, బిచ్యా నాయక్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, బ్లాక్ ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ, సర్పంచ్లు ప్రశాంతి రవికుమార్, మహేందర్ గౌడ్, రాజు, మాజీ సర్పంచ్, గుర్రం కేశవులు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విజయ్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, దేవరశెట్టి మహేష్, శేఖర్ గౌడ్, గుండ్రతి కుమార్ గౌడ్ మరియు ఆకుతోటపల్లి వార్డు సభ్యులు శిరీష, విజయ్ కుమార్, షేక్ సాజిద్, బాలయ్య, స్వరూప, కృష్ణయ్య, నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు కోసమే కొనుగోలు కేంద్రం



**ఆమనగల్లు, మే 14 సామాజిక తెలంగాణ):**
రైతుల సమస్యను పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు తాళ్ళ రవీందర్, జెల్ల రమేష్ గౌడ్ లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల యజమానులు రైతులు ట్రాన్స్ పోర్ట్ వారితో కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గీత నర్సింహా మాట్లాడుతూ.. రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దని ఆయన కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తేమశాతంతో కూడిన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి క్వింటాలు కు సన్న రకం మద్దతు ధర రూ, 2389, దొడ్డు రకం రూ. 2369 మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం రూపాయల 500 బోనస్ అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ప్రాథమిక సహకార సంఘం అధికారులను ఆయన ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉన్న తన దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# క్రీడాకారులకు కాప్స్ పంపిణీ



**ఆమనగల్లు, మే 14 సామాజిక తెలంగాణ):**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు విఠాయిపల్లిలో వీపీఎల్ టోర్నమెంట్ కొనసాగుతుంది. ఈమేరకు బీఆర్ఎస్ పార్టీ ఆగ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం 120 మంది క్రీడాకారులకు క్యాప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవార్డు కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. శంకర్ నాయక్ క్రీడాకారులకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ నాయక్, రామచందర్ తదితరులు ఉన్నారు

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com